RNI-TELTEL/2017/72695

శుభ

తెలంగాణ

04 జులై 2021

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: నాగళ్ల చంద్రశేఖర్

సంపుటి: 04 సంచిక: 125 పేజీలు - 06

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

చెరి సగం

66:34 నిష్పత్తి గతం

అక్రమ ప్రాజెక్టే

రాయలసీమ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం

తెలంగాణ ప్రయోజనాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం

కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవాలి

కృష్ణా బోర్డు త్రిసభ్య సమావేశం రద్దు చేయాలి

ఏపీ, తెలంగాణ జల వివాదంపై కీలక వ్యాఖ్యలు

ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ కీలక భేటీ

నీటి పారుదల ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష



హైదరాబాద్,జూలై3 : నీటి కేటాయింపులు, పర్యావరణ అనుమతులు లేకుండా, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ స్టే వున్నప్పటికీ కృష్ణా నదిపై ఆంధ్ర ప్రదేశ్ నిర్మిస్తున్న చట్టవ్యతిరేక పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం గుర్తించడంలేదని ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశం తీర్మానించింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా చట్టవ్యతిరేకంగా నిర్మిస్తున్న రాయలసీమ లిఫ్ట ఇరిగేషన్ స్కీం సాగునీటి ప్రాజెక్టులలో నీటి ఎత్తిపోతలు, తెలంగాణలో జల విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై శనివారం నాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది.

పోతిరెడ్డిపాడు చట్టవ్యతిరేక, అక్రమ ప్రాజెక్టు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. పోతిరెడ్డి పాడు కాలువకు మిగతా 2లో...

"ప్రకృతి రీత్యా తెలంగాణ భూభాగం సముద్ర మట్టానికి ఎగువన ఉన్నది. చుట్టూ నదులు ప్రవహిస్తున్నా కూడా గ్రావిటీ ద్వారా సాగునీటిని తీసుకునే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో లిఫ్టులను ఏర్పాటు చేసుకొని, నీటిని ఎత్తిపోసుకోవాల్సిన దుస్థితి తెలంగాణ ఉంది. దశాబ్దాల సమైక్య పాలనలో తెలంగాణ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వలస పాలకులు ఎత్తిపోతల పథకాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. తద్వారా తెలంగాణ వ్యవసాయాన్ని దండుగలా మార్చి, తెలంగాణ రైతులకు అన్యాయం చేసిండ్రు. పోరాటం చేసి సాధించుకున్న నూతన తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణమే ప్రథమ ప్రాధాన్యతగా కాళేశ్వరం వంటి ఎత్తిపోతల ప్రాజెక్టులను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ సాగునీటి గోసను తీర్చింది. దీంతో అత్యధిక దిగుబడులతో తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే అన్నపూర్ణగా నిలిచింది. ఇదంతా కూడా లిఫ్టుల ద్వారా నదీజలాలను ఎత్తిపోయడం ద్వారా మాత్రమే సాధ్యమైంది. ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో కృష్ణా, గోదావరి నదులపై మరిన్ని ప్రాజెక్టులను నిర్మించుకోబోతున్నాం. రెండు పంటలకూ నీరందాలంటే.. జల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ద్వారా కేటాయించబడిన నీటిని, విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించుకుంటాం. పలు ట్రిబ్యునల్స్ ద్వారా రాజ్యాంగబద్ధంగా తెలంగాణకు కేటాయించబడిన నదీ జలాలను సాగునీటికోసం వాడుకోవడంతోపాటు, సాగునీటిని ఎత్తిపోసుకోవాల్సిన అనివార్యతను అధిగమించడానికి కావాల్సిన జల విద్యుత్ ఉత్పత్తి కోసం కూడా తప్పకుండా కేటాయించబడిన నీటిని వినియోగించుకుంటాం. ఇదే విషయాన్ని రాష్ట్ర కేబినెట్ తీర్మానించింది కూడా. దీనికి వ్యతిరేకంగా ఎవరి అభిప్రాయాలనూ తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోదు. తెలంగాణ వ్యవసాయం కోసం, రైతుల సంక్షేమం కోసం ఎవరితోనైనా, ఎంతవరకైనా పోరాడుతాం" అని సీఎం కేసీఆర్



ఉత్తరాఖండ్ సీఎంగా

పుష్కర్ సింగ్ ధామి

ఎంపికచేసిన బీజేపీ అధిష్టానం

రెండుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న పుష్కర్

పార్టీ నిర్ణయం మేరకు బాధ్యతలు నిర్వహిస్తానని హామీ

డెహ్రాడూన్,జూలై3 :
ఉత్తరాఖండ్ పదకొండవ ముఖ్యమంత్రిగా పుష్కర్ సింగ్ ధామిని బిజెపి అధిష్టానం ఎంపిక చేసింది. రాష్ట్ర పార్టీ విభాగంలో తలెత్తిన వివాదాల నేపథ్యంలో.. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి తీరథ్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. నాలుగున్నరేళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులు మారడం గమనార్హం. రాజధాని డెహ్రాడూన్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో 57మంది రాష్ట్ర ఎమ్మెల్యేలు ఆయనను ఎంపిక చేశారు. 45 ఏళ్ల పుష్కర్ సింగ్ రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన ఖతిమా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పుష్కర్ సింగ్ ధామి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు సన్నిహితుడు కావడం గమనార్హం. ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి భగత్‌సింగ్ కొష్యారిని ప్రత్యేక డ్యూటీ ఆఫీసర్‌గా అధిష్టానం నియమించింది. మొదట సిఎంగా సత్పాల్ రావత్, ధన్‌సింగ్ రావత్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. మిగతా 5లో...

డెల్టా వేరియంట్

అత్యంత ప్రమాదకరం

హెచ్చరించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్

అప్రమత్తంగా ఉండాలని ప్రపంచ దేశాలకు టెడ్రోస్ హెచ్చరిక



న్యూఢిల్లీ,జూలై3 :
ప్రపంచం క్లిష్ట సమయంలో కొట్టుమిట్టాతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఒ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గెబ్రాయాసిస్ హెచ్చరించారు. ప్రస్తుతం ప్రపంచంలో మిగతా 2లో...

మాపై రాళ్లు కాదు..

నిన్ను చెప్పుతో కొడతాం

25కోట్లు ఇచ్చి టీపీసీసీ అధ్యక్షుడయ్యాడు

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హెచ్చరిక

పార్టీ మారినోళ్లను రాళ్లతో కొడితే.. మరి రేవంత్‌ను..!

ఆయన డబ్బులతో దొరికాడు కదా

టీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ సెటైర్లు

రేవంత్‌పై ఎదురుదాడికి దిగిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



హైదరాబాద్,జూలై3 :
టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం రేవంత్‌పై టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ముప్పేట దాడి చేశారు. రేవంత్‌రెడ్డి రాళ్లతో కొడితే తాము చెప్పులతో కొడతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ఎదుగుదలనే ఓ వివాదమని భూపాలపల్లి మిగతా 2లో...

రాయలసీమ ఎత్తిపోతలతో

రాష్ట్రానికి అన్యాయం

భారీ ఎత్తున నీటిని తరలించుకుపోయే ప్రయత్నం

విభజన చట్టాన్ని ఏపీ అతిక్రమించింది

కృష్ణా జలాల వివాదంపై గజేంద్ర షెకావత్‌కు బండి సంజయ్ లేఖ



హైదరాబాద్,జూలై3 :
ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న రాయలసీమ ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు విస్తరణ ప్రాజెక్టులు తెలంగాణ నీటి హక్కులను హరిస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలతో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా జలాల వివాదంపై కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్‌కు బండి సంజయ్ శనివారం లేఖ రాశారు. బచావత్ అవార్డులో మిగతా 2లో...

అభిమానులకు షాక్ ఇచ్చిన బాలీవుడ్ జంట

ప్రముఖ నటుడు అమీర్ ఖాన్, కిరణ్ రావుల విడాకులు

పరస్పర అంగీకారంతో విడిపోతున్నట్లు ప్రకటన



ముంబై,జూలై3 : బాలీవుడ్‌లో మరో పెళ్లి పెటాకులయ్యింది. వెండితెరపై తన నటనతో ఆకట్టుకుని చెరగని అభిమానం సంపాదించుకున్న ఖాన్ త్రయంలోని అమీర్ ఖాన్ దంపతులు విడాకులు పుచ్చుకున్నారు. ఇక తాము దంపతులం మిగతా 3లో...

ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొడుతున్న ముఖ్యమంత్రులు

ఇద్దరు అలయ్ భలయ్ చేసుకున్న తీరు అందరికీ తెలుసు

పాలమూరు ప్రాజెక్టులు ఎండబెట్టి .. జగన్‌కు అవకాశం ఇచ్చారు

వీరి నటన రావుగోపాలరావు, అమ్రిష్ పురిలను మించింది

హుజూరాబాద్ కోసమే కేసీఆర్ జల డ్రామాలు

ఏఐసీసీ అధికార ప్రతినిధి

5లో

అక్రమంగా 78 లక్షలు సొసైటీకి మళ్లించారు

ఎగ్జిబిషన్ సొసైటీ అక్రమాలపై ఫిర్యాదు

హైదరాబాద్,జూలై3 : నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీలో అక్రమాలపై మే 25న సీఎం కేసీఆర్‌కు

మిగతా 5లో...

దిశ చట్టంతో మహిళలకు భరోసా

నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలి

తప్పు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయన్న ప్రచారం చేయాలి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అకృత్యాలు చూస్తుంటే మృగాళ్లు ఎంతగా బరితెగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.విచ్చలవిడిగా వ్యవహరిస్తూ మహిళలపై దాష్టీకానికి తెగబడుతున్నారు. పట్టపగలే అత్యాచారాలకు ఒడిగడుతున్నారు. చట్టాలంటే భయం లేకుండ ఆపోయింది. తమను ఏం చేస్తారులే అన్న అహంకారంలో ఉన్నారు. ఇలాంటి వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలి. వారు ఊచలు లెక్కబెట్టేలా చేయాలి. ఇందుకోసం ఎపిలో గట్టి ప్రయత్నమే జరుగుతోంది. ఈ క్రమంలో దిశ చట్టం తీసుకుని రవాడం ముదావహం. దీనికోసం సిఎం తాజాగా కేంద్రానికి లేఖ రాశారు. చట్టాన్ని రూపొందించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అయితే ఈ చట్టం వచ్చేలోగా పోక్సో తదితర చట్టాలతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. ఎలాంటి నేరం చేసినా శిక్షించేందుకు మనుకున్న చట్టాలు సరిపోతాయి. అత్యాచారం కేసుల్లో కూడా అనేక చట్టాలు ఉన్నాయి. అయితే సిఎం జగన్ చిత్తశుద్దిని కూడా శంకించడానికి లేదు. ఆయనకూడా దోషులను కఠినంగా శిక్షించాలని చూస్తున్నారు.

హైదరాబాద్,జూలై3 : మహిళలు పోలీసు స్టేషన్‌కు వెళ్లే అవసరం లేకుండా గ్రామ, వార్డు సచివాలయాల్లోని మహిళా పోలీసులు సమర్థంగా పనిచేయాలని సీఎం జగన్ అన్నారు. మహిళల రక్షణ విషయంలో రాజీపడొద్దని, బాధితురాలి కుటుంబాన్ని ఆదుకోవడంలో ఎక్కడా జాప్యం ఉండకూడదన్న హెచ్చరికలు చేశారు. మహిళలపై నేరాల విచారణకు 18 ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు హైకోర్టు సహకారంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల భద్రతపై ప్రతి రెండు వారాలకోసారి కలెక్టర్లు, ఎస్పీలు సమావేశమై సమీక్షించాలని సూచించారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న వరుస అఘాయిత్యాలను అరికట్టే చర్యలపై మిగతా 2లో...

చెరి సగం

మొదటిపేజీ తరువాయి..

నీటిని ఎత్తిపోసే రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ స్కీం కూడా అక్రమ ప్రాజెక్టే. కృష్ణా జలాల్లో బచావత్ ట్రిబ్యునల్ ఎన్ బ్లాక్ అలొకేషన్స్ చేసినా, వాటిని నికర జలాల కేటాయింపులున్న ప్రాజెక్టులకు మాత్రమే ఆంధ్రప్రదేశ్ వాడుకోవాలి. జులై 9న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) నిర్వహించబోయే త్రిసభ్య సమావేశాన్ని రద్దు చేయాలి. జులై 20 తర్వాత పూర్తిస్తాయి బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అందులో తెలంగాణ రాష్ట్ర అంశాలను కూడా ఎజెండాలో చేర్చాలి.

పోతిరెడ్డిపాడుకు ఎట్టి పరిస్థితుల్లోనూ నీటిని అనుమతించబోమని, రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ కేఆర్ఎంబీ సమావేశంలో తమ వాదనలను వినిపించాలని సమావేశం తీర్మానించింది. ఇందుకు సంబంధించి తెలంగాణ ఎజెండా అంశాలను కెఆర్ఎంబీకి వెంటనే తెలపాలని నిర్ణయించింది.

ఆంధ్రా – తెలంగాణ నడుమ 66:34 నిష్పత్తిలో ఇప్పటిదాకా కొనసాగుతూ వస్తున్న కృష్ణా జలాల వినియోగాన్ని సమావేశం తిరస్కరించింది. కృష్ణా జలాల్లో మొత్తం 811 టీఎంసీల నికర జలాల కేటాయింపుల్లో ఆంధ్ర తెలంగాణ చెరి సగం అనగా, 405.5 టీఎంసీల నీటిని ట్రిబ్యునల్ కేటాయింపులు జరిపేదాకా వినియోగించుకోవాలి. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం మేరకు జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి నీటి లభ్యత ఉన్నంతకాలం పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించాలి. విద్యుత్ ఉత్పత్తిని ఆపమని చెప్పే హక్కు కేఆర్ఎంబీకి లేదు. జల విద్యుత్ కు సంబంధించి ఇరు రాష్ట్రాల నడుమ ఎటువంటి ఒప్పందాల నిబంధనలు లేవు. పులిచింతలలో విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జలాలను వృథాగా సముద్రంలోకి విడుదల చేస్తున్నదనే ఏపీ ప్రభుత్వ దుష్ప్రచారాన్ని సమావేశం తిప్పికొట్టింది. పులిచింతల నుంచి విడుదలైన నీటిని ప్రకాశం బ్యారేజీ నుంచి తమ కృష్ణా జిల్లా అవసరాలను తీర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ కు సూచించింది. తద్వారా పట్టిసీమ నుంచి గోదావరి నీటిని ఎత్తిపోసేందుకు వినియోగించే విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని సమావేశం ఆంధ్రా ప్రభుత్వానికి సలహా ఇచ్చింది. సాగునీటిని ఎత్తిపోయడమే కాకుండా, హైదరాబాద్ తాగునీటి అవసరాలకు, మిషన్ భగీరథ అవసరాలకు రాష్ట్రానికి విద్యుత్ అవసరం ఎంతగానో ఉన్నదని, ఈ నేపథ్యంలో ప్రతీ అవకాశాన్ని వినియోగించుకొని చట్టబద్ధంగా తెలంగాణ ప్రభుత్వం జల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని సమావేశం స్పష్టం చేసింది. థర్మల్ విద్యుత్ ఉత్పాదన ద్వారా వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నదని, ఈ నేపథ్యంలో 51% 'క్లీన్ ఎనర్జీని' ఉత్పత్తి చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కేంద్రం ఇటీవల రాష్ట్రాలకు విడుదల చేసిన మార్గదర్శకాలను, జల విద్యుత్ ఉత్పాదన ద్వారా తెలంగాణ రాష్ట్రం అమలు పరుస్తున్నదని, ఇక ముందు కూడా కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. విద్యుత్ ఉత్పత్తికి మాత్రమే ప్రత్యేకమైన శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు హక్కుగా కేటాయించిన నీటిని వాడుకుంటుంటే, విద్యుత్ ఉత్పత్తి ఆపాలని ఆంధ్రా ప్రభుత్వం కెఆర్ఎంబీకి ఫిర్యాదులు చేయడం హాస్యాస్పదం అని సమావేశం అభిప్రాయ పడింది. పర్యావరణ అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ పనులు చేపట్టవద్దని గ్రీన్ ట్రిబునల్ స్టే ఇచ్చినా స్టేని ఉల్లంఘించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని జైల్లో వేస్తామని ఎన్జీటీ ప్రకటించిందని అయినా మొండిగా సర్వేల ముసుగున పోతిరెడ్డి పాడు వద్ద పెద్ద ఎత్తున నిర్మాణ సామాగ్రిని డంప్ చేసి నిర్మాణాలు చేపట్టడం అన్యాయమని సమావేశం అభిప్రాయ పడింది. జూరాల కుడి, ఎడమ కాల్వల ద్వారా నీటిని వదిలి, చెరువులను, కుంటలను నింపాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవలే నిర్మాణం పూర్తి చేసుకున్న సమ్మక్క బ్యారేజీ సహా సీతమ్మసాగర్ ప్రాజెక్టులను, ఇరిగేషన్ అండ్ హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులుగా పిలువాలని సమావేశం తీర్మానించింది. శ్రీశైలం డ్యామ్ మీద తెలంగాణ భూభాగంలోకి గుర్తింపు కార్డులున్న విద్యుత్ ఉద్యోగులను తప్ప, వేరెవరినీ అనుమతించవద్దని, శ్రీశైలం సహా కృష్ణా ప్రాజెక్టుల వద్ద పూర్తిస్థాయి రక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడుకోవడానికి, తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను కాపాడుకోవడానికి రాజీలేని పోరాటం ఎంతవరకైనా కొనసాగించాలని



సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, నీటిపారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, సీఎం సెక్రటరీ స్మితా సభర్వాల్, ఈఎన్సీ మురళీధర్ రావు, సీఎం ఓఎస్డీ శ్రీధర్ రావు దేశ్ పాండే, ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావు, జెన్కో డైరక్టర్ (హైడల్) వెంకటరాజం, అడ్వకేట్ జనరల్ ప్రసాద్, అధనపు అడ్వకేట్ జనరల్ రామచంద్రరావు, సాగునీటిశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ "ప్రకృతి రీత్యా తెలంగాణ భూభాగం సముద్ర మట్టానికి ఎగువన ఉన్నది. చుట్టూ నదులు ప్రవహిస్తున్నా కూడా గ్రావిటీ ద్వారా సాగునీటిని తీసుకునే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో లిఫ్టులను ఏర్పాటు చేసుకొని, నీటిని ఎత్తిపోసుకోవాల్సిన దుస్థితి తెలంగాణ ఉంది. దశాబ్దాల సమైక్య పాలనలో తెలంగాణ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన వలస పాలకులు ఎత్తిపోతల పథకాలకు ప్రాధాన్యత ఇవ్వలేదు. తద్వారా తెలంగాణ వ్యవసాయాన్ని దండుగలా మార్చి, తెలంగాణ రైతులకు అన్యాయం చేసింర్రు. పోరాటం చేసి సాధించుకున్న నూతన తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణమే ప్రథమ ప్రాధాన్యతగా కాళేశ్వరం వంటి ఎత్తిపోతల ప్రాజెక్టులను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ సాగునీటి గోసను తీర్చింది. దీంతో అత్యధిక దిగుబడులతో తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే అన్నపూర్ణగా నిలిచింది. ఇదంతా కూడా లిఫ్టుల ద్వారా నదీజలాలను ఎత్తిపోయడం ద్వారా మాత్రమే సాధ్యమైంది. ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో కృష్ణా, గోదావరి నదులపై మరిన్ని ప్రాజెక్టులను నిర్మించుకోబోతున్నాం. రెండు పంటలకూ నీరందాలంటే.. జల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ద్వారా కేటాయించబడిన నీటిని, విద్యుత్ ఉత్పత్తి కోసం వినియోగించుకుంటాం. పలు ట్రిబ్యునల్స్ ద్వారా రాజ్యాంగబద్ధంగా తెలంగాణకు కేటాయించబడిన నదీ జలాలను సాగునీటికోసం వాడుకోవడంతోపాటు, సాగునీటిని ఎత్తిపోసుకోవాల్సిన అనివార్యతను అధిగమించడానికి కావాల్సిన జల విద్యుత్ ఉత్పత్తి కోసం కూడా తప్పకుండా కేటాయించబడిన నీటిని వినియోగించుకుంటాం. ఇదే విషయాన్ని రాష్ట్ర కేబినెట్ తీర్మానించింది కూడా. దీనికి వ్యతిరేకంగా ఎవరి అభిప్రాయాలనూ తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోదు. తెలంగాణ వ్యవసాయం కోసం, రైతుల సంక్షేమం కోసం ఎవరితోనైనా, ఎంతవరకైనా పోరాడుతాం" అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. నదీ జలాలమీద తన పొరుగు రాష్ట్రాలకు కేటాయించబడిన వాటాలను హక్కుగా వినియోగించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా సహకరిస్తుందని, అయితే కేటాయింపులు లేని నికర జలాలను దౌర్జన్యంగా వాడుకుంటామంటే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోబోరని సీఎం కేసీఆర్ పునరుద్ఘాటించారు.

దశాబ్దాలపాటు తెలంగాణ సాగునీటికి గోస పడ్డదనీ, స్వయంపాలనలోనూ అటువంటి పరిస్థితిని ఎట్టి పరిస్థితిలో రానివ్వబోమన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటై 17 ఏండ్లు కావస్తున్నా, తెలంగాణకు కృష్ణా జలాల్లో నీటివాటాను నిర్ధారించకపోవడంపై సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి వాటా కోసం అవసరమైతే కేంద్రంతో పోరాడుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బేసిన్ అవసరాలు పూర్తిగా తీరిన తర్వాతనే, ఇంకా సర్ ప్లస్ వాటర్ వుంటే, అవుటాఫ్ బేసిన్ అవసరాల మీద దృష్టి పెట్టాలనేది సహజ న్యాయమన్నారు. దీన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విస్మరించడం సరికాదన్నారు. తెలంగాణ చేపట్టిన లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుల నేపథ్యంలో జల విద్యుత్ ఉత్పత్తి అవసరం పెరిగిందన్నారు. జల విద్యుత్తుతో లిఫ్టులను నడిపి తద్వారా తెలంగాణ సాగునీటిని ఎత్తిపోసుకుంటుందని సిఎం స్పష్టం చేశారు. సాగునీటితోపాటు, సాగునీటిని ఎత్తిపోసుకునేందుకు జలవిద్యుత్ ఉత్పత్తిని కూడా తెలంగాణకు కేటాయించిన నీటి ద్వారానే జరుపుకుంటుందని, ఇందులో ఎవరూ అభ్యంతరం తెలపడానికి వీల్లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ట్రిబ్యునళ్ల ముందు, కేఆర్ఎంబీ వంటి బోర్డుల ముందు, న్యాయస్థానాల్లోనూ ప్రజాక్షేత్రంలోనూ తెలంగాణ ప్రభుత్వం తన వాణిని వినిపిస్తుందన్నారు.

"తెలంగాణలో ఆంధ్రా మాదిరిగా కాలు అడ్డం పెట్టుకొని నీళ్లు పారించుకునే పరిస్థితి లేదు. నీటిని లిఫ్టుల ద్వారా ఎత్తి పోసుకోవాలె. తెలంగాణలో 30 లక్షలకు పైగా బోరు మోటార్లున్నాయి. తెలంగాణ మొత్తం విద్యుత్తులో 40శాతం విద్యుత్తు సాగునీటి అవసరాలకే వినియోగించబడుతున్నది. తెలంగాణకున్న భూపరిస్థితుల (%వతీ–తీుఱఅ%) దృష్ట్యా సాగునీరే కాదు, విద్యుత్ ఉత్పత్తి కోసం కూడా నీరు అవసరం" అని ముఖ్యమంత్రి వివరించారు. "ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పోతిరెడ్డిపాడుకు వరద జలాలను మాత్రమే వాడుకుంటామని అసెంబ్లీలో, అసెంబ్లీ బయట అనేకసార్లు ప్రకటించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు కూడా నాడు అదే విషయం చెప్పారు. నేడు మాట మార్చి పోతిరెడ్డిపాడు పేరుతో తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తామంటే తెలంగాణ ప్రజలు సహించబోరు" అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో సంయమనంతో పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రతో చర్చలు జరిపి, వారికి ఇబ్బంది లేని విధంగా, సహకరిస్తూ నిర్మాణం చేసిందని, ఇదే పరిస్థితిని ఆంధ్రప్రదేశ్ విషయంలో కూడా అవలంబించేందుకు తమ స్నేహ హస్తం సాచినామని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. అయినా వారు పెడచెవిన పెట్టడం పట్ల సిఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో క్రమంగా తగ్గుముఖం పట్టిన కరోనా కేసులు

తాజాగా 44,111 కొత్త కేసులు నమోదు

న్యూఢిల్లీ,జూలై 3 : దేశంలో కరోనా మహమ్మారి ఉధృతి క్రమంగా తగ్గుతోంది. దేశ వ్యాప్తంగా కరోనా రోజువారీ కేసుల సంఖ్య, మరణాలు తగ్గుముఖం పడుతున్నాయి. థర్డ్ వేవ్ హెచ్చిరకల నేపథ్యంలో ప్రజలు కూడా జాగ్రత్తలు కూడా కేసుల తగ్గుదలకు దోహపదడుతున్నాయి. ఈ క్రమంలో రోజువారీ కేసులతో పాటు మరణాలు సైతం తగ్గుతున్నాయి. గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 44,111 కొత్త కేసులు రికార్డయ్యాయని కేంద్ర కుటుంబ, ఆరోగ్యమంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. తాజాగా 57,477 మంది బాధితులు వైరస్ నుంచి కోలుకొని డిశ్చార్జి అయ్యారు. వైరస్ ప్రభావంతో 24 గంటల్లో 738 మరణాలు నమోదయ్యాయని చెప్పింది. తాజాగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 3,05,02,362కు పెరిగాయి. 2,96,05,779 మంది బాధితులు కోలుకున్నారు. వైరస్ ప్రభావంతో 4,01,050 మంది మృత్యువాతపడ్డారు. మరో వైపు దేశంలో



యాక్టివ్ కేసులు 95 రోజుల తర్వాత 5లక్షలకు దిగువకు చేరాయి. ప్రస్తుతం 4,95,533 యాక్టివ్ కేసులున్నాయని పేర్కొంది. టీకా డ్రైవ్‌లో భాగంగా ఇప్పటి వరకు 34,46,11,291 డోసులు పంపిణీ చేసినట్లు తెలిపింది. రికవరీ రేటు 97.06 శాతానికి పెరిగిందని, వీక్లీ పాజిటివిటీ రేటు 2.50శాతంగా ఉందని, రోజువారీ పాజిటివిటీ రేటు 2.35శాతంగా ఉందని వివరించింది. ఇప్పటి వరకు 41.64 కోట్ల పరీక్షలు నిర్వహించినట్లు ఆరోగ్య మంత్రిత్వశాఖ వివరించింది.

మాపై రాళ్లు కాదు..

నిన్ను చెప్పుతో కొడతాం

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రేవంత్ 2017లో టీడీపీ నుంచి పార్టీ మారి పదవి కాలం ముగిసే వరకు ఎమ్మెల్యేగా కొనసాగింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి అలాంటి భాష వాడొచ్చా అని గంద్ర వెంకటరమణారెడ్డి నిలదీశారు. టీడీపీలో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌ను మొదట రాళ్లతో కొట్టాలని తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఉన్నత పదవులు వస్తే గౌరవం పెంచుకోవాలన్నారు. చిల్లర మాటలు మాట్లాడొద్దని పైలట్ రోహిత్‌రెడ్డి హితవు పలికారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్ ఠాకూర్‌కు రూ. 25 కోట్లు ఇచ్చి పీసీసీ పదవిని దక్కించుకున్నాడని టీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. తమను రాళ్లతో కొట్టండన్న రేవంత్ రెడ్డికి చెప్పు దెబ్బలు ఖాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాజస్థాన్‌లో బీఎస్పీ ఎమ్మెల్యేలను చేర్చుకున్న కాంగ్రెస్ సీఎం అశోక్ గెహ్లాట్‌ను కూడా రాళ్లతో కొడుతావా? 2014లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను దిగ్విజయ్ సింగ్ ఆహ్వానించారు. ఆయనను కూడా రాళ్లతో కొడుతావా? అని ప్రశ్నించారు. తాము రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారమే టీఆర్ఎస్ఎల్పీలో విలీనం అయ్యామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరినప్పుడు ఎందుకు రాజీనామా చేయలేదు అని ప్రశ్నించారు. రేవంత్ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతూ.. దొంగ రాజకీయాలు చేస్తున్నాడు. తాము ప్రజల మధ్యలో ఉండి సేవ చేస్తున్నామని సుధీర్ రెడ్డి తెలిపారు. 2018 ఎన్నికల్లో తన టికెట్‌ను అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించారని సుధీర్ రెడ్డి గుర్తు చేశారు. చవకబారు రాజకీయాలు చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. రెచ్చగొట్టేలా మాట్లాడితే తమ కార్యకర్తలతో రేవంత్ చెప్పుదెబ్బలు తినడం ఖాయమన్నారు. రేవంత్ రాకతో కాంగ్రెస్ పార్టీ సీనియర్లు కుతకుత ఉడికిపోతున్నారని గుర్తుంచుకోవాలని తెలిపారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలంటున్న టి.పీసీసీ చీఫ్‌గా నియమితులైన రేవంత్‌రెడ్డిపై ప్రభుత్వ విప్, టీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ సెటైర్లు వేశారు. అలా అయితే ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్‌ను ఏం చేయాలన్నారు. కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా వారియర్స్ సమ్మేళనంలో మాట్లాడుతూ.. పలు అంశాలపై స్పందించారు.. కొత్త బిచ్చగాడు పొద్దు ఎరుగడు అన్నట్టు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండి అంటున్నాడు.. మరి.. డబ్బులు ఇస్తూ రెడ్ హ్యాండ్ గా దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అంటూ ఫైర్ అయ్యారు.. ఈటల రాజేందర్ ను తీసుకెళ్లి ఇంట్లో పెద్ద కొడుకు లెక్క కేసీఆర్ పెంచుకున్నాడన్న సుమన్.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి పని చేయకుండా అవతలోడికి పని చేసిన వ్యక్తి ఆయన అంటూ ఫైర్ అయ్యారు.. ఆర్టీసీ కార్మికులతో సమ్మె చేయించారని.. ఆ కార్మిక సంఘం నాయకుడు అశ్వత్థామ రెడ్డి ఇప్పుడు ఈటల వెంబడే ఉన్నారంటూ మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న బీజేపీ.. తెలంగాణ ప్రజల నడ్డి విరుస్తుంది అంటివి కదా రాజేందర్ అన్న....నీకన్న పార్టీలో సీనియర్లు కొప్పుల ఈశ్వర్, నారదాసు లక్షణ్ రావులు ఉన్నారు.. వారు ఎప్పుడు పదవుల కోసం ఆలోంచిచలేదు.. కానీ, ఈటల అన్ని పదవులు అనుభవించారని.. గుర్తుచేశారు. నన్ను బానిస సుమన్ అంటున్నారు.. నేను ప్రజలకు బానిసను.. నా పార్టీకి కట్టు బానిసను.. అవును గర్వంగా చెప్పుకుంటున్నా అని సుమన్ అన్నారు. బీజేపీ చెప్పే అబద్దాలకు, టీఆర్ఎస్ కు మధ్యే ఇక్కడ పోటీ ఉండబోతోంది.. గ్యాస్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచే పార్టీ బీజేపీ అని మండిపడ్డారు.. సోషల్ మీడియాలో అబద్దపు ప్రచారాలు చేయడంలో బీజేపీ దిట్ట అని ఆరోపించిన సుమన్.. వాటిని తిప్పి కొట్టడంలో మన అందరం ముందు ఉండాలన్నారు.. 2001నుండి కమలాపూర్ నియోజక వర్గం గులాబీ కంచు కోట. ఇప్పుడు కూడ గులాబీ కంచు కోటాలాగే ఉండాలి. కాషాయ మయం కానివ్వొద్దని హెచ్చరించారు.

రాయలసీమ ఎత్తిపోతలతో రాష్ట్రానికి అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తావనే లేని ప్రాజెక్టులను ముందు పెట్టి భారీ ఎత్తున నీటిని తరలించుకుపోతుందని, విభజన చట్టాన్ని అతిక్రమించి, అపెక్స్ కౌన్సిల్ సహా ఎలాంటి అనుమతులు లేకుండానే ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిందని లేఖలో వివరించారు. ఇప్పటికే 50 శాతానికిపైగా ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని, వెంటనే ఏపీ అక్రమ ప్రాజెక్టులు ఆపేయాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్‌లో రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారని, అపెక్స్ కౌన్సిల్‌లో సూచించినప్పటికీ.. ఎనిమిది నెలల తర్వాత సుప్రీం కోర్టు కేసును విత్ డ్రా చేసుకోవడానికి సీఎం కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారని, దీంతో కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు ప్రక్రియ ఆలస్యమైందన్నారు. కేంద్రం వీలైనంత త్వరగా నీటి పంపకాల కోసం కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని, కృష్ణా రివర్ బోర్డు పరిధిని వెంటనే నోటిఫై చేయాలని కోరారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులు కాపాడాలంటే కేఆర్ఎంబీ పరిధిని వెంటనే నోటిఫై చేయాలన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటా కాపాడుకోవడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని, రాష్ట్ర హక్కులు కాపాడేందుకు చొరవ తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర హక్కులు కాపాడేందుకు వెంటనే కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కెఆర్ఎంబీ) పరిధిని నోటిఫై చేయాలని, తెలంగాణ, ఏపీ సీఎంలు కేసీఆర్, జగన్ నీళ్ల సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నారే తప్ప రాష్ట్రాల హక్కులను కాపాడాలని కాదని పేర్కొన్నారు. నీళ్ల వివాదాలతో ఇద్దరు సీఎంలు రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణాపై ఏపీ అక్రమ ప్రాజెక్టులు కట్టేందుకు తెలంగాణ సీఎం కేసీఆరే అవకాశమిచ్చి ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల టెండర్లు పూర్తి అవ్వాలనే రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేయించారని, బచావత్ అవార్డు (కేడబ్ల్యూడీటీ –1) ప్రకారం ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల నికర జలాల కేటాయింపు ఉందని ఈ సందర్భంగా వివరించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తన అవార్డును 2010లోనే ప్రకటించినా సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉందని, ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన నీళ్లలో 68.5 శాతం పరీవాహక ప్రాంతం ఉన్న తెలంగాణకు 555 టీఎంసీలు దక్కాల్సి ఉండగా, 299 టీఎంసీలు తాత్కాలిక వాటాగా కేటాయించారన్నారు. ఏపీకి 512 టీఎంసీలు దక్కాయని, కృష్ణాలో తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన వాటా రాలేదని, ఇప్పటికైనా న్యాయమైన వాటా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

దిశ చట్టంతో మహిళలకు భరోసా

మొదటిపేజీ తరువాయి..

ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.గ్రామాల్లో మహిళలకు ఏ సమస్య వచ్చినా సచివాలయాల్లోని మహిళా పోలీసుల దృష్టికి తీసుకొచ్చేలా చైతన్యం తేనున్నారు. ఇకపోతే మహిళల కేసులకు సంబంధించి ఏరియాతో సంబంధం లేకుండా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని, పీఎస్లో రిసెప్షన్ స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. దిశ యాప్‌లోని అన్ని అంశాలపై మహిళా పోలీసులకు అవగాహన కల్పించి, శిక్షణ ఇవ్వాలని సూచించారు. 'దిశ'పై ప్రతి పీఎస్లో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. దిశ కేసులకు సంబంధించి ఫోరెన్సిక్



ల్యాబ్‌ల్లో 61 మంది ప్రత్యేక సిబ్బంది, 145 వాహనాల ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. ప్రతి జిల్లా పోలీస్ యూనిట్‌కు ఒకటి చొప్పున 18 దిశ కోర్టులు, బాలలపై నేరాలకు సంబంధించి 19 కోర్టులు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో కొత్తగా 6 దిశ పోలీసు స్టేషన్ల నిర్మాణానికి అనుమతించిన సీఎం... ఉమెన్ హెల్ప్‌లైన్ 181ని దిశకు అనుసంధానం చేయాలన్నారు. మహిళలపై నేరాలకు సంబంధించి సత్వర విచారణ కోసం సవరించిన దిశ చట్టాన్ని ఆమోదించాలని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి సీఎం జగన్ లేఖ రాశారు. మొత్తంగా చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా అమలు చేయడం కూడా అంతే ముఖ్యం. అలాగే నిందితులకు సకాలంలో శిక్షలు పడితే భయం కూడా పుట్టుకుని వస్తుంది.

డెల్టా వేరియంట్ అత్యంత ప్రమాదకరం

మొదటిపేజీ తరువాయి..

డెల్టా వేరియంట్ లాంటి వ్యాప్తి చెందే వైరస్‌లు ఉన్నాయని అన్నారు. డెల్టా వేరియంట్ అభివృద్ధి చెందడంతో పాటు రూపాంతరం చెందుతాయని తెలిపారు. ఇది చాలా ప్రమాదకరమని అన్నారు. ప్రజారోగ్యం, సామాజిక చర్యలు ...పటిష్టమైన నిఘా, వ్యూహాత్మక పరీక్షలు, త్వరగా కేసులను గుర్తించడం, ఐసోలేషన్, క్లినికల్ కేర్ వంటివి చాలా ముఖ్యమైనవని చెప్పారు. మాస్క్, భౌతిక దూరం, రద్దీ ప్రదేశాల్లో సమూహాలను నివారించడం, ఇండోర్ ప్రాంతాలు వెంటిలేషన్ సదుపాయాలు చూసుకోవడం ఉండాలని అన్నారు. ఆక్సిజన్, పరీక్షలు, చికిత్స, వ్యాక్సిన్లు ప్రపంచం సమానంగా షేర్ చేసుకోవాలన్న ఆయన...దీనికి ఒకరికొకరు సహకారం అందించుకోవాలని దేశాధినేతలకు విజ్ఞప్తి చేశారు. తక్కువ టీకా కవరేజ్ ఉన్న దేశాల్లో.. కరోనా రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రుల్లోని భయానక దృశ్యాలు పరిస్థితులు ఉధృతికి దారితీయవచ్చునని అన్నారు. డెల్టా లాంటి తీవ్రంగా వ్యాప్తి చెందే వేరియంట్లు...చాలా దేశాల్లో అధిక ప్రభావాన్ని చూపుతున్నాయని, ప్రపంచం మరింత



ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందని చెప్పారు. కరోనా కట్టడికి? నిరంతర పరిశీలన అవసరమని, ప్రజారోగ్య ప్రతిస్పందనను సరిగ్గా నిర్వహించాలని సూచించారు. ఈ వేరియంట్‌ను 98 దేశాల్లో గుర్తించారని, తక్కువ, ఎక్కువ వ్యాక్సినేషన్ కవరేజ్ అనే తేడా లేకుండా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఈ కొత్త వైరస్‌ను తరిమికొట్టేందుకు రెండు మార్గాలున్నాయని చెప్పారు. వచ్చే ఏడాది ఇదే సమయానికి 70 శాతం మంది ప్రజలు వ్యాక్సిన్ వేయించుకునేలా చూడాలని తెలిపారు. ఇవే మహమ్మారిని అదుపుచేసేందుకు, ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చుకునేందుకు ఇవే సరైన మార్గాలని చెప్పారు. ఈ సెప్టెంబర్ నాటికి మీ దేశ జనాభాలో 10 శాతం మందికైనా వ్యాక్సిన్ అందించాలని పలు దేశాలకు విజ్ఞప్తి చేశారు. వ్యాక్సిన్లు ఉత్పత్తికి సాంకేతికను పంచుకోవాలని బయో ఎన్‌టెక్, మోడార్నా,÷జైర్ వంటి టీకా సంస్థలను కోరారు. దీని వల్ల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. త్వరలో వ్యాక్సినేషన్ హబ్‌లు ప్రారంభిస్తామని, ప్రపంచ వ్యాక్సిన్ సామర్థ్యాన్ని ఎంత త్వరగా పెంచుతామో... అప్పుడు ప్రాణాంతక వైరస్‌లకు అంతమొందించగలమని అన్నారు.

జమ్ములో రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి

సంతాపం తెలిపిన ప్రధాని మోడీ

శ్రీనగర్,జూలై3 : జమ్మూకశ్మీర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. రాంబన్ నుండి నీల్ గ్రామానికి వెళుతుండగా జమ్మూలోని రాంబన్ వద్ద వాహనం లోయలో పడిపోయింది. రెండు వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలం వద్దకు చేరుకున్నారు.

అనంతరం సహాయక చర్యల్ని ముమ్మరం చేశారు. గాయపడినవారిని వెంటనే సమీపంలోని హాస్పిటల్ కు తరలించి చికిత్సనందిస్తున్నారు. రెండు వాహనాలు కూడా వేగంగా ఢీకొనడం వల్లే ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోవటంతో ఈ ప్రమాదం జరిగింది. నేషనల్ హైవేపై ఓ ప్రైవేటు ప్యాసింజర్ వాహనం మరో వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా గత వారం రోజుల్లో ఇది రెండో ప్రమాదం కావటం గమనించాల్సిన విషయం. ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ప్రమాద ఘటన మనస్సును చాలా బాధపెట్టిందని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారు వెంటనే కోలుకోవాలని ఆకాంక్షించారు.



ఉత్తరాఖండ్ సీఎంగా

పుష్కర్ సింగ్ ధామి

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర పరిశీలకుడుగా ఉన్న నరేంద్ర సింగ్ తోమర్ ,రాష్ట్ర ఇన్‌చార్జ్ దుష్యంత్ కుమార్ గౌతమ్‌ల నేతృత్వంలో జరిగిన సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు పుష్కర్ సింగ్ ధామి పేరు సూచించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కాగా, తీరథ్ సింగ్ ఈ ఏడాది మార్చి 10న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే.నిబంధనల ప్రకారం.. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోగా ఆ వ్యక్తి శాసనసభ లేదా మండలి సభ్యుడు కావాల్సి ఉంది. ఉత్తరాఖండ్‌కు శాసనమండలి లేదు. దీంతో తీరథ్ కు మిగిలిన ప్రత్యామ్నాయం.. ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎన్నిక కావడమే. పదవి చేపట్టి దాదాపు నాలుగు నెలలు పూర్తికావొస్తోంది. నిబంధనల ప్రకారమైతే సెప్టెంబరు 10లోగా ఆయన ఏదో ఒకస్థానం నుంచి పోటీ చేసి శాసనసభకు వెళ్లాలి. కానీ, కరోనా వల్ల ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి. దీనికితోడు.. ప్రస్తుత సర్కారు పదవీకాలం 2022 మార్చి 23న ముగియనుంది. అంటే తొమ్మిది నెలలే. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 151 ప్రకారం.. ఏడాదిలోపు పదవీకాలం ముగిసే పరిస్థితుల్లో ఎన్నికల కమిషన్ ఏ లోక్‌సభ,అసెంబ్లీ స్థానానికీ ఉప ఎన్నిక నిర్వహించడానికి కుదరదు. మరోవైపు ఎన్నికల కమిషన్ కూడా అనుమతించే పరిస్థితులు లేకపోవడంతో మరో ప్రత్యామ్నాయం లేక తిరాథ్ రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు తిరాథ్ సింగ్ 114 రోజుల పదవీకాలం పూర్తిగా వివాదాలతో నిండిపోయింది. ఆయన చేసిన పలు ప్రకటనలు ప్రజలకు ఆగ్రహం తెప్పించాయని పలువురు నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. అలాగే పలు విధాన నిర్ణయాలను విమర్శించడం ద్వారా పార్టీని ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కరోనా మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో కుంభమేళా నిర్వహించడం, కరోనా పరీక్షలు అవసరం లేదన్న ప్రకటనలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ధామి మాట్లాడుతూ... 'నాపై అధిష్టానం పెద్ద బాధ్యతనే మోపింది. ప్రధాని మోదీకి, ఇతర నేతలకు ధన్యవాదాలు. అందర్నీ కలుపుకొని వెళ్తా. ప్రజా క్షేమం కోసం పనిచేస్తా. మేమిచ్చిన హామీలను నెరవేరుస్తానని పుష్కర్ సింగ్ పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్ అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని బిజెపి

ఉత్తరాఖండ్ అభివృద్ధి విషయంలో బిజెపికి చిత్తశుద్ధి లేదని తేలిపోయిందని కాంగ్రెస్ ఘాటుగా విమర్శించింది. కేవలం ముఖ్యమంత్రలను మార్చడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తోందని మండిపడింది. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి నాలుగున్నర నెలలు కూడా కాకుండానే ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి తీరథ్ సింగ్ రావత్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఘాటు విమర్శలు సంధించింది. అధికార దాహాన్ని బీజేపీ చాటుకుంటూ రాష్ట్రంలో రాజకీయ అస్థిరతను సృష్టించిందని మండిపడింది. కాంగ్రెస్ నేత సూర్జేవాలా శనివారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, 2017లో బీజేపీ ఉత్తరాఖండ్‌లో అధికారం చేపట్టిందని, అప్పట్నించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి బదులు, అధికార దాహమే పరమావధిగా నాలుగున్నరేళ్లు వ్యవహరించి, ఇద్దరు ముఖ్యమంత్రులను మార్చిందని అన్నారు. ఉత్తరాఖండ్‌లో రాజకీయ అస్థిరతను సృష్టించడం ద్వారా మోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆ రాష్ట్ర ప్రజలను వంచించారని అన్నారు. ముఖ్యమంత్రుల మార్పే స్కీమ్ పరిపాటిగా మారిందని ఆరోపించారు. నాలుగున్నరేళ్లలో త్రివేంద్ర సింగ్ రావత్, తీరథ్ సింగ్ రావత్‌ను మార్చారు. ఇప్పుడు మరో కొత్త ముఖ్యమంత్రి. బీజేపీ పాత రికార్డు కూడా ఇలాగే ఉంది. అప్పుడు నిత్యానంద స్వామి, భగత్ సింగ్ కోషియారి, భువనచంద్ర ఖండూరి, రమేష్ పోఖ్రియాల్‌లను మార్చుకుంటూ వెళ్లారని సూర్జేవాలా అన్నారు. కాగా, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి హరీష్ రావత్ సైతం బీజేపీని తప్పుపట్టారు. కోవిడ్ కారణంగా ఉప ఎన్నికలు జరపలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రాజ్యాంగ అనివార్యతల కారణంగానే రావత్ రాజీనామా చేశారని అన్నారు.

మోడీకి ప్రత్యామ్నాయం కోసం వెంపర్లాట

దేశ సమస్యలపై ముందు స్పష్టత అవసరం

దేశం కోసం పనిచేయడానికి నేతల్లో చిత్తశుద్ధి ముఖ్యం

పికె లాంటి వారు ఇవన్నీ ముందు చర్చించగలగాలి

న్యూఢిల్లీ,జులై3: దేశ రాజకీయాల్లో మోడీకి ప్రత్యామ్నాయం రావాలని పికె అంటే ప్రశాంత్ కుమార్ తపిస్తున్నారు. ఇందుకోసం బలమైన ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఆయన శరద్‌పవార్‌ను కలిసి చర్చించారు. విపక్షాలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడం ద్వారా బలమైన ప్రత్యామ్నాయం నిర్మించాలన్న ఆలోచనలతో ఉన్నారు. అయితే కప్పల తక్కెడలా ఉన్న ప్రాంతీయ పార్టీల్లో ఐక్యత అన్నది ఎండమావే. ఎవరికి వారు తామే ప్రధాని కావాలన్న ఉబలాటంలో ఉన్నారు. ఈ జాబితాలో ముందు శరద్ పవార్,మమతా బెనర్జీ ఉన్నారు. కాంగ్రెస్ నుంచి రాహుల్ ఎప్పటి నుంచో రిజర్వు చేసుకున్నారు. బెంగాల్లో తిరిగి గెలవడంతో పికెలోనూ, మమతా బెనర్జీలోనూ ఆత్మవిశ్వాసంతో పాటు, అతి విశ్వాసం కూడా పెరిగింది. అందువల్ల కలయిక అన్నది అంత ఈజీ కాకపోవచ్చు. అంతకుముందే కెసిఆర్ ఇలాంటి ప్రయత్నాలు చేసి విరమించుకున్నారు. నిజానికి ఆయన ప్రతిపాదనలకు గట్టిగా మద్దతు దక్కివుంటే ఈపాటికి ఓ ప్రత్యామ్నాయం పుట్టుకని వచ్చేది. కానీ అలా జరగలేదు. ఇప్పుడు జరుగుతుందని అనుకోవడానికి లేదు. కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయాలు, ప్రాంతీయ పార్టీల్లోనూ బలంగా ఉన్న వారసత్వాలు దేశ రాజకీయాలకు అడ్డంకిగా మారాయి. ఇకపోతే దేశరాజకీయాల్లో బలమైన ప్రతిపక్షం లేకపోవడం, తనను ఎదుర్కోగల ఒక శక్తిమంతమైన నేత కానీ, పార్టీ కానీ లేకపోవడం కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనకు ప్రతికూలంగా ఉన్న వాతావరణాన్ని కూడా అనుకూలంగా మలుచుకుంటున్నారు. అత్యంత బలహీనంగా ఉన్న ప్రతిపక్షాల చరిత్ర కూడా ఏమంత మంచిగా లేదు. మమతా బెనర్జీనే తీసుకుంటే అనేక కుంభకోణాల్లో మునిగి ఉన్నారు. అక్కడ ఇప్పుడు అనేక కేసుల్లో విచారణలు జరుగుతున్నాయి. వీరికి తమ రాష్ట్రం లేదా దేశంమీద పెద్దగా చిత్తశుద్ధి లేదనే చెప్పాలి. మోడీకున్న ప్లస్ పాయింటే ఇది. విమర్శలను బట్టి తమ వైఖరిని మార్చుకోవాల్సిన స్థితిలో విపక్ష నేతలు లేరు. ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించే ప్రాంతీయ పార్టీల నేతలకు జాతీయ ప్రయోజనాలు పెద్దగా లేవు. అధికారంలోకి వస్తే దోపిడీ చేయడమే లక్ష్యంగా ఆయా రాష్ట్రాల్లో పాలన సాగుతోంది. ఓం ప్రకాశ్ చౌతాలా, లాలూ ప్రసాద్ యాదవ్, ఛగన్ భుజ్‌బల్ లాంటి నేతలు జైలుకు వెళ్లడం చూస్తే వారి అవినీతి ఎంతగా వేళ్లూనుకుని పోయిందో చెప్పవచ్చు. ఇకపోతే ప్రతిపక్షం బలంగా లేదు కదా అని మోడీ కూడా విచ్చలవిడి గా ముందుకు సాగడానికి లేదు. అలా చేస్తే అదే విపక్షాలకు బలంగా మారగలదని కమలనాథులు గుర్తించాలి. తమను విమర్శించే వారిని అణిచి వేయడం, వారిని దేశ వ్యతిరేకులుగా చిత్రించడం ఎల్లవేళలా సాధ్యం కాదు. ప్రతిపక్షాలు ఉన్నా, లేకపోయినా తమ అభిప్రాయాలను బలంగా చెప్పగల అవకాశాలు, వేదికలు ప్రజలకు, విమర్శకులకు లభ్యమవుతున్నాయి. అంతకంటే ముఖ్యంగా మొత్తం ప్రపంచం భారత దేశంలో ప్రతి కదలికనూ గమనిస్తోంది. ప్రపంచ దేశాలతో ఆర్థిక, దౌత్యపరమైన, రక్షణ పరమైన సంబంధాలు నెలకొల్పాలనుకునేవారు ఆయా దేశాలు కూడా మన దేశంలో జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమని స్తుంటారని మనం గమనించాలి. కరోనా సెకండ్‌వేవ్ కారణంగా మోడీ దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా అప్రతిష్టను మూటగట్టుకున్నారు. క్రియారహితంగా వ్యవహరించారని విమర్శలు తలెత్తాయి. ఆర్థికం గా దేశం దిగజారుతున్నా పట్టించుకోవడం లేదని, అనుయాయులకు దేశ సంపదను కట్టబెడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. వీటిని అంత తేలికగా తీసుకుంటే మోడీకి కూడా పతనం తప్పదు. ఈ దేశంలో న్యాయవ్యవస్థ గతంలో ఎన్నడూ లేనంతగా స్వతంత్రంగా వ్యవహరి స్తున్నది. ప్రజల పక్షాన అన్నీ తానై పోరాడుతోంది. వాక్సిన్ విధానాన్ని ప్రశ్నించడం, కరోనా మృతులకు పరిహారం చెల్లించాలని ఆదేశించడం వంటి చర్యలను తక్కువగా చూడరాదు. అనేక సందర్భాల్లో ప్రభుత్వం బోనులో నిలబడాల్సి రావడం చూస్తున్నాం. చైనా దూకుడుకు అడ్డుకట్ట వేయాలని భావిస్తున్న తరుణంలో, అంతర్జాతీయ అభిప్రాయాలకు భిన్నంగా వ్యవహరించడం కుదరని పని. పైగా అతలాకుతలం చేసిన కరోనా ఆర్థికవ్యవస్థను సంక్షోభానికి గురి చేసింది. సరిహద్దుల్లో చైనా చీకాకులు సృష్టిస్తున్న తరుణంలో భారత్ మరింత బలంగా తయారు కావాలి.



ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా సైన్యం ఉపసంహరణ అనంతరం తాలిబాన్ నుంచి తలెత్తే ముప్పును కూడా తక్కువ అంచనా వేయలేం. ప్రజాస్వామిక విలువలు, ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విషయంలో కఠిన నిర్ణయాలు పనికి రావు. ముఖ్యంగా యువతరం ఆకాంక్షలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలను మార్చుకోవాల్సి ఉంది. ఇప్పుడు దేశాన్ని ఏలడానికి ముందు కలసి పోవాలనుకుంటున్న పార్టీలకు దేశ సమస్యలపై స్పష్టతరావాలి. వాటిని ఎలా పరిష్కరిస్తారో చెప్పగలగాలి. ఈ విషయంలో కెసిఆర్ కొంత కసరత్తు చేసి సానుకూలమైన దృక్పథాన్ని ప్రకటించారు. అలాగే అన్ని పార్టీలు ముందుగా దేశ సమస్యలపై ప్రణాళిక ప్రకటించాలి. ప్రభుత్వ పాలనలో, వ్యవస్థల పనితీరులో, పార్లమెంట్ చర్చల్లో, పార్టీ పనితీరులో అంతర్గత, బహిర్గత ప్రజాస్వామ్యం ఆరోగ్యకరంగా మారాలి. అప్పుడు పికె లాంటి వారు అన్ని పార్టీలను కలపడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించగలవు. మోడీకి ప్రత్నామ్నాయం ముందుకు నాగలదు. అలా కాకుండా కేవలం మోడీని వ్యతిరేకించడమే తమ లక్ష్యం అన్నరీతిలో సాగితే ఏనాటికీ విపక్షాలు ఐకత్య సాధించలేవు.

తెలుగు భాష గొంతు నులమకండి

అమరావతి,జులై3(ఆర్ఎన్): ఎపి సిఎం వైఎస్ జగన్‌కు వైపిపి ఎంపి రఘురామకృష్ణరాజు మరో లేఖ రాశారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో జాతీయ విద్యా విధానాన్ని అనుసరించి తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, తెలుగు భాషను చిదిమేయాలనే మంకుపట్టుతో కోర్టులలో వేసిన వ్యాజ్యాలను ఉపసంహరించుకోవాలని లేఖలో పేర్కొన్నారు. 'మీ తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకువచ్చిన చట్టం గురించి తెలుసుకున్నా కూడా మీరు తెలుగు భాషను అంతం చేయాలనే నిర్ణయం తీసుకోరు. విద్యా హక్కు చట్టం 2009ని అమలు చేయడంలో భాగంగా రాజశేఖర్ రెడ్డి నిర్బంధ ఉచిత విద్యా చట్టం 2010 తీసుకొచ్చారు. ఆ చట్టంలో చాలా స్పష్టంగా పిల్లలకు వారి మాతృభాషలోనే విద్యా బోధన జరపాలని నిర్దేశరచారు. అయితే, మీరు మీ తండ్రి నిర్ణయానికి పూర్తి విరుద్ధంగా వెళ్తున్నారు.


వేదవాంఙ్మయంలో అధునాతన టెక్నాలజీకి సరిపడ శాస్త్రం

వైమానికి విజ్ఞానానికి మూలం భరద్వాజ సంహిత

పరిశోధనలకు ఊతమిస్తే అద్భుత ఆవిష్కరణలకు చోటు

వేదమంటే చులకనగా చూడడం వల్లనే దౌర్భాగ్యం

తిరుపతి,జులై 3 : వేదాల్లో విజ్ఞానమంటేనే చులకన చేసే అభిప్రాయం ఏర్పడింది. బానిస బతుకలు కారణంగా మన సంస్కృతి, సంప్రదాయాలపై జరిగిన దాడి అంతా ఇంతా కాదు. దీనికితోడు వేదాల్లో ఏది ప్రస్తావన ఉన్నా అది సూతప్రాయమే అని దానికి శాస్త్రీయమైన ఆధారాలు లేవని నేటి శాస్త్రవేత్తల వాదనగా ఉంటోంది. అయితే 50 నుండి 60కోట్ల సంవత్సరాలకు పూర్వమే మన మహర్షులు వేదములందలి సారమును అనేక విధములుగా గ్రహించి, గ్రంథస్థం చేయడమే కాక వినిమయం గావించారు. మన పురాణగాథల్లో ఉన్న ఎన్నో వైజ్ఞానిక ప్రస్తావనలు కల్పితాలో, ఊహలో కావు. అవి అన్నీ సాంకేతికంగా ఆనాడు ఉపయోగింపబడినవే. ఎంతోకాలాన్ని కోట్లరూపాయల ధనాన్ని ఆధునిక పరిశోధనలకి వెచ్చిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు అందులో వెయ్యోవంతు ప్రయత్నం... ఇందుకోసం వెచ్చిస్తే మానవాళికి పనికొచ్చే ఎన్నో ఆవిష్కరణలు, నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న ఎన్నో దుష్పరిమాణాలకి పరిష్కారాలు దొరకకపోవు. వేదమనగా మతం కాదని, అది ఒక అద్భుతవిజ్ఞాన భాండాగారమని, విశ్వమానవ జీవనశైలి అని గుర్తించిన ప్రపంచ దేశాలన్నీ వేద విజ్ఞాన పరిశోధనా ఫలములను అందిపుచ్చుకోవడంలో చాలా ముందుకు వెళుతుండగా, వేదాలకు పుట్టినిల్లయిన భారతదేశంలో ఈ పరిస్థితులు ఉండడాన్ని 'ఫ్రాంటెయర్ గాటెయర్' అనే అమెరికన్ 'ఓ భారతదేశమా రోదించు!' అనే వ్యాసంలో పేర్కొన్నారు. భారతీయ విజ్ఞాన వాఙ్మయ సంపదంతా జర్మనీలో ఉంది. ధృతరాష్ట్రుని వీర్యాన్ని 100 కుండల్లో భద్రపరిచి, కౌరవ సంతానంగా రూపుదిద్దిన శ్రీవ్యాసమహర్షి వాడిన సాంకేతిక పరిజ్ఞానం నేటి టెస్ట్ ట్యూబ్ బేబీ టెక్నాలజీ ఒకటే. సూర్యుని ద్వారా కుంతీదేవి కర్ణుని కన్న వైనం, నేటి ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్ కాదా! ఆనాటి మాయాదర్పణం నేటి టి.వి.... ఇలా చెప్పుకుంటూ పోతే ముఖ్యమైనది పుష్పకవిమానం. రామాయణ కాలంలోనే విమాన ప్రస్తావనలు కలవు. భరద్వాజ మహర్షి రాసిన 'యంత్రసర్వస్వము' అనే ఉద్గ్రంథంలోని 40 అధికరణమైన 'వైమానిక ప్రకరణం'లో ఆనాటి పనిముట్లు, యంత్రముల చిత్రాలేకాక విమాన డిజైన్‌లు కూడా పొందు పరిచారు. దాదాపు 600 పేజీలతో వైమానిక శాస్త్రము రూపుదాల్చింది. ఇది తొలి వైజ్ఞానిక గ్రంథం. .భరద్వాజ మహర్షి పేర్కొన్న వైమానికశాస్త్రంలో యంత్రాలు, పరికరాలు, లోహాల వినియోగం, వాటి నిర్వహణపై పరిశోధనలు జరిపి తెలుగులో గ్రంథంగా రూపొందించారు డాక్టర్ ఆమంచి బాలసుధాకర శాస్త్రి. అందులో పైలట్ తెలుసుకోవలసిన 32 రహస్యాల గురించి వివరించారు. పైలెట్స్ తీసుకోవలసిన శిక్షణ ఎలా ఉండాలనేది కూడా భరద్వాజ మహర్షి చెప్పారు. విమానంలో ముఖ్యమైన 32 భాగాల గురించి, ఆ యంత్రాల పనితీరు గురించి విపులంగా చెప్పారు. ఇది నేటి టెక్నాలజీ కంటే చాలా అధునాతనమైనదని, ఇప్పుడు విమానంలో తీసుకుంటున్న న్యూట్రిషియన్ టాబ్లెట్స్ వంటివి ఆ కాలంలోనే ఉన్నవని భరద్వాజ మహర్షి తెలియచేశారు. వంద శతఘ్నులు పేల్చినా దెబ్బతినని లోహాన్ని ఆనాటి విమానాల తయారీకి వాడేవారు. మెరుపులలో నుంచి ఎనర్జీ తీసుకోవచ్చని వైమానిక శాస్త్రంలో చేర్చబడింది. నేల మీద, నీటిమీద, ఆకాశంలో సంచరించగలిగే త్రిపుర విమానం గురించి కూడా పేర్కొన్నారు. ఈనాటి ఏరోనాటిక్స్ లో ఉన్న యంత్రసర్వస్వమంతా వైమానికశాస్త్ర గ్రంథంలో ఉంది. విమాన సిబ్బంది ఎటువంటి వస్త్రాలను ధరించాలో వివరించారు. ఆహారాధికరణంలో ఎటువంటి ఆహారాన్ని స్వీకరించాలి, లోహాధికరణంలో విమానాల తయారీలో ఉపయోగించే వివిద రకాల లోహాలు, అద్దాలు, లెన్స్‌లు, పవర్ జనరేషన్ ఎట్లా చేయాలి వంటి అనేక అంశాలు స్పష్టంగా భరద్వాజ మహర్షి తెలియచేశారు. ఈ మధ్యకాలంలో ఎన్నో సంస్థలు, ఎందరో వ్యక్తులు వేదవిజ్ఞాన పరిశోధనా ప్రయత్నాలు ప్రారంభించి మధ్యలోనే ఆగిపోతున్నారు. తగిన ఆధారగ్రంథాలు లేకపోవడం, వసతుల కొరత, ప్రభుత్వాలకు, అధికారులకు ఇవేమి పట్టకపోవటం, పండితుల మధ్య సమన్వయం కొరవడడం దీనికి కారణం. అలాగే బ్రిటీషువారు వెళుతూ వారి భావాల్ని వారి విద్యావిధానాన్ని (మెకాలే), వారి జీవనశైలిని, భారతీయులకిచ్చి, భారతీయ వైజ్ఞానిక గ్రంథ సంపదని వారు తీసుకొని పోయి బ్రిటీష్ లైబ్రరీలో భద్రపరిచారు. జర్మనీతరువాత గ్రంథాల చిరునామా బ్రిటీష్ లైబ్రరీనే.1920 ప్రాంతంలో జర్మనీలో పుట్టిన ప్రతి జర్మన్ విధిగా సంస్కృతాన్ని అభ్యసించాలని ప్రభుత్వం శాసనం చేసింది. 1927వ సంవత్సరంలో వేదవాఙ్మయ కేటలాగ్ జర్మనీలో ప్రింట్ అయింది. వైమానిక శాస్త్రం ఒక నిర్దుష్టమైన ఇంజనీరింగ్ టెక్ట్స్ బుక్, 8 అధ్యాయాలలో 100 అధికరణాలలో 500 సూత్రాలతో 'విమాన నిర్మాణం'ను సమగ్రంగా అందించిన ఒక అద్భుత ప్రాచీన వైజ్ఞానిక సత్యం. ఊహలే తప్ప ఆధారాలు లేవనే వాదానికి ఇక స్వస్తి పలకవచ్చు. 1903 డిసెంబరు 17న రైట్ సోదరులు ప్రపంచంలోనే తొలి విమానాన్ని నడిపినట్లు నేటి చరిత్ర. కాని వీరికన్నా ఎనిమిది సంవత్సరాల ముందు శివకర్ బాపూజీ తలపడే అనే ఆయన బొంబాయి సముద్రతీరాన ప్రపంచంలో మొదటి విమానాన్ని నడిపినట్లుగా రికార్డులు ఉన్నాయి. ఈ ప్రాచీనకాలంలోనే భారతీయ శాస్త్రవేత్తల విమానయానం గురించిన ఊహలు, ప్రవచించిన సిద్ధాంతాలు కొన్ని వున్నాయి. నేటి ఏరోనాటిక్స్ నేపథ్యంగా ఈ విశేషాలను విశ్లేషించుకోవాలి. అందుకు పరిశోధనలు



ప్రయోగంపై దామోదర్ వినాయక సావర్కార్ ప్రత్యేకంగా వ్రాసారు. వీరందరి కన్నా అతి సాగాలి. అప్పుడే వేదవాఙ్మయం ప్రాధాన్యతను గుర్తించవచ్చు.

అభిమానులకు షాక్ ఇచ్చిన బాలీవుడ్ జంట

మొదటిపేజీ తరువాయి..

కామని, ఎవరిగోల వారిదే అని ప్రకటించారు. హాలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలో డేటింగ్, డివోర్స్ పెద్ద విషయమేమి కాకున్నా అమీర్ ఖాన్ దంపతుల విడాకులు అందరినీ ఆశ్చర్య పరిచాయి. తాము ఎంతో ఆదర్శ జంటగా ప్రచారం చేఉకున్న వీరు విడాకులు తీసుకోవడంపై సర్వతా ఆసక్తి కలిగిస్తోంది. చాలామంది సెలెబ్రిటీ లవ్ బర్డ్స్ డేటింగ్ పేరుతో చెట్టాపట్టాలేసుకుని తిరగడం, ఆ తరువాత విడిపోవడం కామన్. మరికొంతమంది తమ వివాహ బంధానికి విడాకులతో స్వస్తి పలుకు తున్నారు. ఇలా బాలీవుడ్ స్టార్ కపుల్ కూడా డివోర్స్ ప్రకటించి అందరికి షాకిచ్చారు. ఎప్పుడూ అన్యోన్యంగా చూడముచ్చటగా కనిపించే అమీర్ ఖాన్, ఆయన సతీమణి కిరణ్ రావుతో విడాకులు తీసుకున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ జంటకు



వివాహం జరిగి 15 సంవత్సరాలు మాత్రమే అయింది. ఈ దంపతులకు ఒక కుమారుడు ఆజాద్ రావు ఖాన్ ఉన్నారు. 15 సంవత్సరాల ఈ అందమైన కాలంలో ఎన్నో అనుభవాలు, మధుర జ్ఞాపకాలు మా సంబంధం నమ్మకం, గౌరవం, ప్రేమతో పెరిగింది. ఇప్పుడు మేము మా జీవితంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలనుకుంటున్నామని ఇరువురూ ప్రకటించారు. ఇకపై భార్యాభర్తలుగా కాకుండా ఒక కుటుంబంగా ఒకరికొకరు సహకరించుకోవాలని అనుకుంటున్నాము. పరస్పర అంగీకారంతోనే విడాకులు తీసుకుంటున్నాము. విడిగా ఉంటూనే మా కొడుకు ఆజాద్ ను ప్రేమగా చూసుకుంటామన్నారు. సినిమాలు, పానీ ఫౌండేషన్, ఇతర ప్రాజెక్టులపై ఇలా అన్ని విషయాల్లో కలిసి పని చేస్తూనే ఉంటాము. ఈ విషయంలో మాకు అవగాహన కలిగించిన పెద్దలకు, శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు ధన్యవాదాలు. మాలాంటి వారు విడాకులను ముగింపుగా కాకుండా కొత్త ప్రయాణం ప్రారంభంగా చూస్తారని ఆశిస్తున్నామని అంటూ ఓ సుదీర్ఘ ప్రకటనను ఇచ్చారు. ఇకపోతే అమీర్ ఖాన్ రీనా దత్తాను వివాహం చేసుకున్నాడు. పెళ్లైన 16 సంవత్సరాల తరువాత 2002లో ఆమెతో విడాకులు తీసుకున్నాడు. రీనా దత్తా, అమీర్‌కు ఒక కుమార్తె ఇరా, కుమారుడు జునైద్ ఉన్నారు. ఆ తరువాత ఆస్టిక్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న కిరణ్ రావును లగాన్ మూవీ సెట్స్‌లో కలిశారు అమీర్ ఖాన్. ఆ తరువాత వారిద్దరి మధ్య ప్రేమ చిగురించడంతో పెళ్లి వైపు మొగ్గు చూపారు. వారు డిసెంబర్ 28, 2005న పెళ్లితో ఒక్కటయ్యారు. ఇద్దరూ తమ మొదటి కుమారుడు ఆజాద్ రావు ఖాన్‌ను 2011లో సర్రోగసీ ద్వారా స్వాగతించారు. బిటౌన్ లో అన్యోన్య దంపతులుగా పేరు తెచ్చుకున్న ఈ జంట ఎవ్వరూ ఊహించని విధంగా చేసిన ప్రకటనకు సినీ ప్రేక్షకులు బిత్తరపోతున్నారు.

గ్యాస్ ధరలపై సిపిఎం ఆందోళన

కట్టెల పొయ్యిపై వంటావార్పుతో నిరసన

విజయవాడ,జులై3(ఆర్ఎన్): కరోనా కష్ట కాలంలో ఉపాధి కోల్పోయి ప్రజలు అల్లాడుతున్నారని, వారిపై గ్యాస్ ధరలు మోపడం దారుణమని సిపిఎం నేతలు తెలిపారు. ధరలు పెంచుతున్న మోడీకి పేదలు కానరావడం లేదన్నారు. చాయ్‌వాలానంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గ్యాస్ బండ ధరల పెంపును వ్యతిరేకిస్తూ రాణిగారి తోటలో సీపీఎం వినూత్న నిరసన చేపట్టింది. గ్యాస్ బండలు పక్కనపెట్టి, కట్టెల పొయ్యి మీద మహిళలు వంట చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలుపడి ప్రజలపై భారాలను మోపుతున్నాయన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ పేదల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. కేవలం ఏడు నెలల్లో 250 రూపాయలు గ్యాస్ ధర పెంచడం అమానుషమన్నారు. ప్రభుత్వ చర్యలతో మళ్లీ గ్యాస్ బండలు వదిలి పొయ్యి మీద వంట చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోదీ తానా అంటే సీఎం జగన్ తందానా అంటున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రం ఏం చేసినా తలాడించడం తప్ప... తప్పు అని చెప్పే ధైర్యం లేకుండా పోయిందని ఆయన అన్నారు.

భారతీయ సంస్కృతీ వారధులు ప్రవాసులు

భాషను కాపాడుకుంటేనే సంప్రదాయాలు నిలుస్తాయి

శ్రీ సాంస్కృతిక కళాసారధి తొలి వార్షికోత్సవంలో వెంకయ్య

హైదరాబాద్,జులై3 : భాషను కాపాడుకుంటేనే మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడు కోగలమని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. ప్రవాస భారతీయుల్ని సాంస్కృతిక వారధులుగా ఆయన అభివర్ణించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను వారు పాటిస్తూ, సంస్కృతిలోని గొప్పతనాన్ని తెలియజేస్తున్న ప్రవాస భారతీయుల్ని సాంస్కృతిక వారధులుగా అభివర్ణించిన ఉపరాష్ట్రపతి, వారంతా ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా మార్చేశారని, వారి పాత్రను చూసి మాతృభూమి గర్విస్తోందని తెలిపారు. ఈ సాంస్కృతిక భావన మానవాళి పురోగతికి దోహదం చేస్తుందని



ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. అలాగే భాషా పరిరక్షణ కోసం ఐదు సూత్రాలను సైతం ఆయన సూచించారు. శ్రీ సాంస్కృతిక కళాసారధి –సింగపూర్ సంస్థ తొలి వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమంలో వంచ్చవల్ ద్వారా ఉపరాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతీయ సంస్కృతిని ఖండాంతరాలకు మోసుకువెళ్ళి అక్కడ మన అచారాలు కట్టుబాట్లు ఆకాంక్షించారు. ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతుందన్న యునెస్కో నిర్వచనాన్ని గుర్తు చేసిన ఉపరాష్ట్రపతి, కళలు, జీవన విధానాలు, విలువలు, సంప్రదాయాలు, విశ్వాసాలు సైతం ఈ సంస్కృతిలో భాగాలే అని తెలిపారు. అనేక ప్రత్యేకతల కారణంగా భారతీయ సంస్కృతి సనాతన ధర్మంగా పరిఢవిల్లిందన్న ఆయన, పశువులు, చెట్లు, నదులను పూజించే భారతీయు సంప్రదాయం ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు. పేదలకు సాయం చేయడానికి భారతీయులు ధర్మంగా భావించారన్న ఉపరాష్ట్రపతి, మన జాతరలు, ఉత్సవాలు, తిరునాళ్ళు అందరూ కలిసి మెలసి జీవించడానికి సాయపడ్డాయని, ఇవన్నీ మన సంస్కృతి గొప్పతనాన్ని కళ్ళకు కడతాయని పేర్కొన్నారు. భారతదేశం అనేక భాషలు, సంస్కృతుల నిలయమన్న ఉపరాష్ట్రపతి, భిన్నత్వంలో ఏకత్వం మనందరినీ కలిపి ఉంచిందని, మనిషి మారినా సంస్కృతిని మరచిపోలేదని, మనిషి ఆదర్శవంతంగా జీవించడానికి సంస్కృతి దోహదం చేస్తుందని తెలిపారు. ఖండంతరాలు దాటినా నేటికీ మన సంస్కృతిని కాపాడుకుంటున్న ప్రవాస భారతీయులకు అభినందనలు తెలిపారు. భాష, సంస్కృతులకు అవినాభావ సంబంధం ఉందన్న ఉపరాష్ట్రపతి, భాష మన సంస్కృతికి జీవనాడి అని, ఉన్నతమైన సంస్కృతి, ఉన్నతమైన సమాజానికి బాటలు వేస్తుందని తెలిపారు. భాషా వైవిధ్యం నాగరికతకు గొప్ప పునాది అన్న ఆయన భాష ద్వారా సంస్కృతి, సంస్కృతి ద్వారా సమాజం శక్తివంతమౌతాయని తెలిపారు. ప్రతి నాగరికతా తన గొప్పతనాన్ని భాష ద్వారా వ్యక్తం చేసిందన్న ఆయన, మన ఆటలు, మాటలు, పాటలు, సంగీతం, కళలు, పండుగలు, పబ్బాలు, సామూహిక కార్యక్రమాలు. వ్యాపార సంబంధాలు భాష లేకుండా పెంపొందలేవని పేర్కొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో బ్యాంకింగ్ సేవలు

బ్యాంకర్లతో చర్చించిన సిఎం జగన్

అమరావతి,జులై3(ఆర్ఎన్): అన్నదాతలకు రకరకాల సేవలందిస్తూ ఎంతో ఉపయోగకరంగా ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకే) రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మరో ప్రయోగాత్మకంగా శ్రీకాకుళం జిల్లాలో ఈ విధానానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం వచ్చే ఆగస్టు నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ సేవలను విస్తరించనుంది. గ్రామ సచివాలయాలకు



సేవకు శ్రీకారం చుడుతోంది. ఇక నుంచి బ్యాంకింగ్ సేవలను కూడా వీటి ద్వారా రైతుల ముంగిటకే తీసుకురానుంది. దీంతో ఇన్నాళ్లూ బ్యాంకులో నగదు తీసుకోవాలన్నా.. జమ చేయాలన్నా.. రుణం పొందాలన్నా.. రుణాలు రీషెడ్యూలు చేసుకోవాలన్నా అన్నదాతలుసుదూర ప్రాంతాల్లో ఉన్న బ్యాంకులకు వెళ్లేందుకు ఎంతో శ్రమపడాల్సి వచ్చేది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇప్పుడీ కష్టాలకు తెరపడనున్నాయి. బ్యాంకింగ్ కరస్పాండెంట్ల ద్వారా ఈ సేవలు అందించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. ప్రస్తుతం అనుబంధంగా రాష్ట్రవ్యాప్తంగా 10,778 ఆర్బీకేలున్నాయి. వీటిలో 234 అర్బన్ ప్రాంతంలోనూ..10,544 గ్రామీణ ప్రాంతంలో రైతులకు సేవ లందిస్తున్నాయి. సీజన్‌లో రుణాల మంజూరు, రీషెడ్యూల్‌లతో పాటు వివిధ రకాల సేవల కోసం బ్యాంకుల చుట్టూ తిరగకుండా రైతుల ముంగిటకే బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఆర్బీకేల్లో బ్యాంకింగ్ సేవలందించేందుకు బ్యాంకర్లు సైతం ముందుకొచ్చారు. శాఖల్లేని ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు సుమారు 11,500 మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లను నియమించుకున్నాయి. వీరిలో 8,500 మంది గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. వీరు రోజూ నాలుగైదు గ్రామాలకు వెళ్లి అక్కడ అకౌంట్‌లు లేని వారితో ఖాతాలు తెరిపించడం, బ్యాంకు–ఆధార్ సీడింగ్, కేవైసీ అప్డేషన్, నగదు ఉపసంహరణ వంటి సేవలందిస్తుంటారు. ఈ నేపథ్యంలో.. ఆర్బీకేల్లో వీరి ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో ఆర్బీకేలతో బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లను మ్యాపింగ్ చేస్తున్నారు. ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేసే సాగు ఉత్పాదకాలతో పాటు యాంత్రీకరణ, కూలీలకు నగదు బదిలీ చేసుకోవచ్చు. కొత్త రుణాల మంజూరు, రీషెడ్యూల్ చేసుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

సీఎం వైఎస్ జగన్ చొరవతో ఆర్బీకేల ద్వారా బ్యాంకింగ్ సేవలు అందించేందుకు బ్యాంకర్లు ముందుకొచ్చారు. డిపాజిట్లు, విత్‌డ్రాలతో పాటు ఇన్‌పుట్స్, పండించిన పంటల కొనుగోళ్ల వంటి వాటి విషయంలో నగదు రహిత లావాదేవీలు జరిపేందుకు రైతులకు తోడ్పాటునందిస్తారు. సమీప భవిష్యత్‌లో పంట రుణాల మంజూరు, రీషెడ్యూల్ కూడా ఆర్బీకేల్లో అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కొడిమి లేఔట్‌లోని జగనన్న కాలనీలో మెగా గ్రౌండింగ్

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా జగన్ పాలన

శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి

అనంతపురం,జులై3 : సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. రెండేళ్లుగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతుంటే అడుగడుగునా అడ్డుకోవడమే లక్ష్యంగా చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ ముందుకెళ్తున్నారని మండిపడ్డారు. సంక్షేమాన్ని అడ్డుకుంటే చరిత్రహీనులుగా నిలిచిపోతారని హెచ్చరించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా కొడిమి లేఔట్‌లోని జగనన్న కాలనీలో శనివారం మెగా గ్రౌండింగ్ మేళా నిర్వహించారు. డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కమిషనర్ మూర్తితో కలిసి పలువురు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, నవరత్నాలను ప్రకటించారన్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి రోజు నుంచే మేనిఫెస్టోను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలందరికీ ఇంటి పట్టాలను అందించి నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో, రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా ఎక్కడా సంక్షేమాన్ని విస్మరించడం లేదన్నారు. లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరారు. ఆలోగానే కాలనీల్లో రోడ్లు, కరెంట్, బోర్లు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి లేఔట్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. పేదలకు మంచి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు తమ ప్రభుత్వంపై, సీఎం జగన్‌పై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. చంద్రబాబు, లోకేశ్‌లు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని ప్రాంతాల్లో ఇంటి పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా అడ్డుకున్నారని, కోర్టులకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నారని



విమర్శించారు. సీఎం జగన్‌పై ప్రజలకు విశ్వాసం ఉందని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, కార్పొరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

జగిత్యాలను సుందరంగా తీర్చిదిద్దాలి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల,జులై3(ఆర్ఎన్): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించినప్పుడే హరిత హారం విజయవంతమైనట్లు అని జగిత్యాల టీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ స్పష్టం చేశారు. హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనానికి పాటుపడాలన్నారు. జగిత్యాల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జగిత్యాల నియోజకవర్గం పరిధిలోని గోవిందపల్లె ఆరో వార్డులో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. హరితహారం విజయవంతం చేయడానికి ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో పాటు పట్టణ వాసుల భాగస్వామ్యం తప్పనిసరి అని పేర్కొన్నారు. పట్టణంలో ఎ÷–లాస్టిక్ వినియోగం పెరిగిందన్నారు. ఆ ఎ÷–లాస్టిక్‌ను మురుగు కాల్వల్లో, రహదారులపై పడేయడంతో.. వాటిని తిని మూగజీవాలు అనారోగ్యానికి గురవుతున్నాయని తెలిపారు. డ్రైనేజీతో కలుషితమవుతున్న మోతె చెరువును ఎమ్మెల్యే పరిశీలించారు. మోతె చెరువును మురుగు రహితంగా మార్చాలని, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియకు కరోనా

కొత్తగూడెం,జులై3 : ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కరోనా బారినపడ్డారు. కరోనా లక్షణాలు కనిపించడంతో పరీక్ష చేయించుకున్నారు. అందులో ఎమ్మెల్యేకు పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ప్రస్తుతం ఆమె హోం క్వారంటైన్‌లో ఉన్నారు. గత కొన్ని రోజులుగా తనను కలిసినవారు జాగ్రత్తగా ఉండాలని, పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కాగా, ఎమ్మెల్యే హరిప్రియ రెండు రోజులుగా పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

పోలవరం ముంపు బాధితులను ఆదుకోవాలి

భద్రాద్రి ముంపునకు గురికాకుండా చూడాలి
ముంపు గ్రామాల్లో అఖిలపక్ష నేతల పర్యటన

భద్రాద్రి,జులై3 : పోలవరం నిర్మాణంతో గోదావరిలో ప్రజలను ముంచేస్తున్నారని సీపీఎం ఏపీ రాష్ట్ర కార్యదర్శి మధు మండిపడ్డారు. ప్రజలు, ప్రాంతాలు ముంపు లేకుండా నిర్మాణాలు జరగాల్సి ఉన్నా పట్టించుకోలేదన్నారు. శనివారం భద్రాచలంలో అఖిలపక్ష నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ముంపు మండలాల్లో పరిహారం చెల్లించడంలో, పునరావాసం కల్పనలో ప్రభుత్వం విఫలమయ్యిదన్నారు. ప్రజలు ఆర్ఆర్ ప్యాకేజీ కోసం ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా మభ్య పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా జులై 5న విజయవాడలో దీక్ష చేయనున్నట్లు తెలిపారు. 3 లక్షల మంది భూ నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. భద్రాచలంలోకి పోలవరం బ్యాక్ వాటర్ వస్తే ఊరుకోమని మధు అన్నారు. ఈ ప్రమాదాన్ని గుర్తించి తగుముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పోలవరం ముంపు గ్రామాల్లో తెలంగాణ, ఏపీ అఖిలపక్ష నేతల పర్యటించారు. ఉమ్మడి రాష్ట్ర అఖిలపక్షం ఆధ్వర్యంలో పోలవరం ముంపు మండలాల పర్యటనలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీపీఎం కార్యదర్శి మధు, సీపీఐ కార్యదర్శి రామకృష్ణ, తెలుగుదేశం తరపున జ్యోతుల నెహ్రూ, విభజన హామీల సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, తెలంగాణ నుంచి ఎమ్మెల్యే పొందెం వీరయ్య, చందా లింగయ్య దొర, గుమ్మడి నర్సయ్య, పోతినేని సుదర్శన్ పాల్గొన్నారు..

విశాఖ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

విశాఖపట్టణం,జులై 3 : విశాఖపట్టణం ఆటోనగర్‌లోని ఓ గోడౌన్‌లో శనివారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా గోడౌన్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారాన్ని అందజేశారు. ఘటనా స్థలానికి నాలుగు ఫైర్ ఇంజన్లతో సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే గోడౌన్ చాలావరకు దగ్ధమయింది. దాదాపు రూ.40 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గరుడ గజ్జన పాట మార్ఫింగ్

అర్చకులు ఇవో షోకాజ్

విశాఖపట్టణం,జులై3 : శ్రీ వరాహ లక్షీనృసింహస్వామి ఆలయంలో గడిచిన జ్యేష్ట ఏకాదశి రోజున జరిగిన లక్షీనారాయణస్వామి వార్షిక కల్యాణోత్సవంలో అర్చకులు ఆలపించిన గరుడ గజ్జన పాటను మార్ఫింగ్ చేసిన ఘటనలో తొమ్మిది మంది వైదికులకు దేవస్థానం ఈవో ఎంవీ సూర్యకళ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తానే మార్ఫింగ్ చేసి ఇన్‌చార్జి ప్రధానార్చకుడికి పంపినట్టు ఇప్పటికే ఓ వేదపండితుడు అధికారుల వద్ద ఒప్పుకున్నట్టు కూడా ప్రచారం జరిగింది. మొత్తం సంఘటనపై ఈవో కొద్ది రోజులుగా విచారణ చేస్తున్నారు. ఈసంఘటనలో మొత్తం తొమ్మిది మంది వైదికులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అందరినుంచి సమాధానం వచ్చినవెంటనే ఈవో తదుపరి చర్యలు తీసుకోనున్నారు. వైదికుల సమాధానం ఆధారంగా విచారించి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపై సింహాలచలం దర్శనాలపై కఠిన నిబంధనలు అమలవుతాయని, ఉద్యోగులైనా సరే దర్శనం టికెట్ తీసుకోవాల్సిందేనని ఈవో సూర్యకళ తెలిపారు.

పేదల భవిష్యత్‌కు భరోసా

ఇంటిస్థలాలతో సిఎం జగన్ అండగా నిలిచారు: కన్నబాబు

కాకినాడ,జులై3 : పేదల భవిష్యత్‌కు భరోసా ఇచ్చే విధంగా ఇంటి స్థలాలు అప్పగించడం జరిగిందని మంత్రి కన్నబాబు అన్నారు. ఇల్లు కట్టుకోవడం అన్నది భారంగా మారిన ఈ రోజుల్లో ఇంటిస్థలంతో పాటు, ఇల్లుకట్టుకునే ప్రోత్సమిస్తున్నామని అన్నారు. లక్షలాది మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లనే సాధ్యమైందని మంత్రి కన్నబాబు అన్నారు. ప్రజల గుండెల్లో ఉండేలా ఆలోచన చేసిన నాయకుడని కొనియాడారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాటిస్తే.. ఎంత కష్టమైనా ఆ మాటకు కట్టుబడే నాయకుడు సీఎం జగన్. మా పిల్లలకు పుట్టింటి ఆస్తిలా ఇళ్ల స్థలాలను సీఎం జగన్ ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఇచ్చిన స్థలాన్ని అమ్మవద్దని అన్నారు.

బంగ్లాదేశీయుల అక్రమ చొరబాటు

విజయవాడ,జూల : భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన నలుగురు బంగ్లాదేశ్ యువకులను విజయవాడ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు విచారిస్తున్నారు. తల్లానా జిల్లా నుంచి భారత్‌లోకి బంగ్లాదేశీయులు ప్రవేశించారు. హావ్‌డా–వాస్కోడిగామా ట్రైన్‌లో వెళ్తుండగా రైల్వే పోలీసులు పట్టుకున్నారు. పాస్‌పోర్టు లేకుండా భారత్‌లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. దర్భంగా ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏపీలోకి రావడానికి గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఉపాధి కోసం భారత్‌లోకి అక్రమంగా వచ్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. వీరితోపాటు మరికొందరు బంగ్లాదేశీయులు భారత్‌లోకి ప్రవేశించినట్లు నిర్ధారణ అయ్యింది. పలు రాష్ట్రాల్లో అక్రమంగా చొరబడి నివాసాలు ఏర్పాటు చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

యాదాద్రిని దర్శించుకున్న జస్టిస్ కోదండరామ్

యాదగిరిగుట్ట,జులై 3 : రాష్ట్రంలో ప్రముఖ ఆలయమైన యాదాద్రి శ్రీ లక్షీనరసింహ స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరాం దర్శించుకున్నారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న జస్టిస్ కోదండరాం బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందించారు. తర్వాత ప్రధాన ఆలయ పునర్నిర్మాణ పనులు పరిశీలించారు. కట్టడం అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

హరితహారంలో ప్రజలు భాగస్వాములు కావాలి

దేవరకొండలో పాల్గొన్న మంత్రి జగదీశ్వర్ రెడ్డి

నల్లగొండ,జులై 3 : హరితహారం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పచ్చదనం, పరిశుభ్రతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపట్టిన పల్లె పగ్రతి కార్యక్రమం ద్వారా విప్లవాత్మక మార్పులు వస్తాయన్నాని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి జబ్బులు రావని, దోమల నివారణ ప్రధాన కార్యక్రమంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాలను,పట్టణాలను, తమవీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు పోటీ పడాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి దేవరకొండ నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. చందంపేట మండల కేంద్రంలో సకల సదుపాయాలతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఫ్లలె ప్రగతి కార్యక్రమంలో పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నీ కేవలం ప్రజల సంక్షేమం కోసమేనని అన్నారు. ఇందులో ప్రజలు పాల్గొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లింగయ్య యాదవ్, స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పల్లెప్రగతి

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న మంత్రి

నిజామాబాద్,జులై3 : స్వచ్ఛమైన గ్రామాలు, పచ్చని పల్లెలే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే పవట్టణ,పల్లె ప్రగతి కార్యక్రమాలకు సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహని ర్మాణం శాఖల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. అలాగే హరితహారంతో మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలన్నారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పలు గ్రామాలలో జరిగిన పల్లె ప్రగతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. వరుసగా మూడో రోజు శనివారం ఆయన వివిధ గ్రామాల్లో కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి ప్రజలను ఉత్సాహపరిచారు. సీఎం కేసీఆర్ తెచ్చిన పల్లె ప్రగతితో గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చే నిధులు నేరుగా గ్రామాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. గ్రామాల్లో వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, దంపింగ్ యార్డులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, గ్రామాని ఒక ట్రాక్టర్, రైతు వేదికలు ఇలా సమగ్రాభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఇదిలావుంటే ప్రభుత్వం నిర్దేశించిన పనుల్లో ప్రజాప్రతినిధులు, అధి కారులు నిర్లక్ష్యం వహించొద్దని కలెక్టర్ నారాయణ రెడ్డి సూచించారు. జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలపై ఆయన ఆరా తీసారు. హరితహారంలో నాటిన మొక్కలను కాపాడాలని పశువులు పాడుచేయకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కానుగ, వేప, మర్రిరావి మొక్కలను రోడ్డుకు ఇ రువైపులా నాటాలని అన్నారు.

కొత్త ఐటి నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు

ఫేస్‌బుక్, గూగుల్‌కు మంత్రి రవిశంకర్ అభినందనలు

న్యూఢిల్లీ,జులై3): కేంద్రం తెచ్చిన కొత్త ఐటీ నిబంధనలకు అనుగుణంగా ఫేస్‌బుక్, గూగుల్ అభ్యంతరకర కంటెంట్‌ను తొలగించడం పట్ల కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ తాజాగా హర్షం వ్యక్తం చేశారు. పారదర్శకత సాధించే దిశగా ఇది కీలక ముందడుగు అని అభివర్ణించారు. ఇటీవల ఈ విషయంలో




కేంద్రం గట్టిగానే నిలబడింది. దీంతో ఇవి చట్టాలకు అనుగుణంగా పనిచేస్తామని కూడా ప్రకటించాయి. ఈ మేరకు రవిశంకర్ ప్రసాద్ శనివారం ఓ ట్వీట్ చేశారు. కొత్త ఐటీ నిబంధనల ప్రకారం.. ఫేస్‌బుక్ మొత్తం 30 మిలియన్ల అభ్యంతరకర పోస్టులు తొలగించిన విషయం తెలిసిందే. ఇక ఫేస్‌బుక్ ఆధీనంలోని ఇన్‌స్టాగ్రామ్ కూడా రెండు మిలియన్ పోస్టులను తొలగించింది. మే 15 నుంచి జూన్ 15 వరకూ చేపట్టిన ఈ చర్యలకు సంబంధించిన తొలి కంప్లయన్స్ నివేదికను ఫేస్‌బుక్ ఇటీవల విడుదల చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. సోషల్ మీడియా సంస్థలు అభ్యంతరకర పోస్టులపై తాము తీసుకున్న చర్యలను తెలియజేస్తూ నెల నెలా కంప్లయన్స్ నివేదికలు విడుదల చేయాలి. మరోవైపు.. తాము మొత్తం 59 350 వివాదాస్పద లింకులు తొలగించినట్టు గూగుల్ కూడా ఓ నివేదిక విడుదల చేసింది. దేశీ యాప్ 'కూ' కూడా కంప్లయన్స్ నివేదిక వెలువరించింది. తమకు మొత్తం 5502 ఫిర్యాదులు అందాయని, వీటికి సంబంధించి 1253 పోస్టుల తొలగించామని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫేస్‌బుక్, గూగుల్ చర్యలపై మంత్రి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. అయితే..ఆయన ట్విటర్ ప్రస్తావన తీసుకురాకపోవడం గమనార్హం.

అక్రమంగా 78 లక్షలు సొసైటీకి మళ్లించారు

మొదటిపేజీ తరువాయి..

లాల్‌బహదూర్ కాలేజ్ మాజీ సెక్రటరీ రవీంద్ర సేన లేఖ రాశారు. నాంపల్లి సొసైటీ చైర్మన్, సెక్రటరీలను వెంటనే సస్పెండ్ చేయాలని లేఖలో పేర్కొన్నారు. రవీంద్ర సేన తెలిపారు. సొసైటీ ఆదాయాన్ని సభ్యులంతా ఇష్టం వచ్చినట్టు పంచుకున్నారన్నారు. ఓ ఫార్మసీ కాలేజీ నుంచి అక్రమంగా 78 లక్షలు సొసైటీకి మళ్లించారని చెప్పారు. సొసైటీలో ఆడిట్ సరిగా జరగలేదు.. అనవసర ఖర్చులు చేశారన్నారు. వారిని ప్రశ్నించినందుకు తన సభ్యత్వాన్ని రద్దు చేశారని మాజీ సెక్రటరీ రవీంద్ర సేన లేఖలో తెలిపారు. మరోవైపు ఎగ్జిబిషన్ సొసైటీ అక్రమాలపై ఎసిబి కూపీ లాగుతోంది. దీనిపై త్వరలోనే సిఎంకునివేదిక ఇవ్వనుంది.



2018లో ఈటల నితిన్‌తో పాటు 62 మందికి ఏకపక్షంగా సభ్యత్వాలు ఇచ్చారని

మైనారిటీల ఉన్నతికి ప్రభుత్వం పథకాలు

106 మంది లబ్ధిదారులకు మారుతి కార్ల పంపిణీ

హైదరాబాద్,జూలై3 : మైనారిటీల ఉన్నతికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మైనారిటీస్ ఫెనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్ కమ్ ఓనర్ స్కీం కింద ఎంపికైన 106 మంది లబ్ధిదారులకు మారుతి కార్లను మంత్రులు కొప్పుల ఈశ్వర్, మహమూద్ అలీ అందజేశారు. నగరంలోని నాంపల్లి హజ్ భవన్‌లో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గొప్ప లౌకికవాది అన్నారు. వారి సుపరిపాలనలో రాష్ట్రంలో మత సామరస్యం వెల్లివిరుస్తోం దన్నారు. రాష్ట్రంలో మైనారిటీల భద్రత, సంక్షేమం, సమున్నతికి కేసీఆర్ అంకితభావంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. డ్రైవర్ కమ్ ఓనర్ పథకం విజయాత్మకమైనదన్నారు. ఇటువంటిది దేశంలో మరెక్కడా కూడా అమలు కావడం లేదన్నారు. నిరుద్యోగ యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, వారి కుటుంబ జీవన పరిస్థితులు మెరుగయ్యేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. మైనారిటీలను ఉన్నత విద్యావంతుల్ని చేసేందుకు 204 గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి వివరించారు.

హోం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.. 10 వేల మంది ఇమామ్, మౌజమ్ లకు ప్రతి నెల రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నామన్నారు. మైనారిటీలందరూ సీఎం



కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతునిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎ.కె.ఖాన్, ప్రభుత్వ కార్యదర్శి అహ్మద్ నదీమ్,ఎమ్మెల్సీ హసన్ ఎఫెండి, ఎమ్మెల్యే హుస్సేన్ మీరజ్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ మహ్మద్ సలీం, ఉన్నతాధికారులు షానవాజ్ ఖాసీం, కాంతివెస్లీ, యూనస్, స్థానిక కార్పోరేటర్ సురేఖ, హజ్ భవన్ మసీదు ఇమామ్ సాబేర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొడుతున్న ముఖ్యమంత్రులు

ఇద్దరు అలయ్ భలయ్ చేసుకున్న తీరు అందరికీ తెలుసు
పాలమూరు ప్రాజెక్టులు ఎండబెట్టి .. జగన్‌కు అవకాశం ఇచ్చారు
వీరి నటన రావుగోపాలరావు, అమ్రిష్ పురిలను మించింది
హుజూరాబాద్ కోసమే కేసీఆర్ జల డ్రామాలు
ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్

హైదరాబాద్,జూలై3 : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్‌లు ఇరు ప్రాంతాల ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ అన్నారు. వారిద్దరూ రావుగోపాల్ రావు.. అమ్రిష్ పురి నటనను మించి నటిస్తున్నారన్నారు. జల జగడం .. ఓ పెద్ద డ్రామా అని చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ జగన్‌ల రాజకీయ నాటకాలకు ప్రజలు బలికావొద్దని చెప్పారు. ప్రజలు ఎక్కడికక్కడ గల్లా పట్టి అడగాలన్నారు. ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొట్టి హుజూరాబాద్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కృష్ణ బేసిన్‌లో ఉండే ప్రాజెక్ట్‌లు పూర్తి చేసేవారన్నారు. అలా చేస్తే జగన్ జల దోపిడీ చేసినా తెలంగాణకు ఏమీ ఇబ్బంది ఉండేది కాదని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. నదీ జలాల వివాదంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కావాలనే డ్రామా చేస్తున్నారని శ్రవణ్ ఆరోపించారు. ఏపీ సీఎంవైఎస్ జగన్, తెలంగాణ సీఎం కేసీఆర్ ఉద్దేశపూర్వకంగా రెండు ప్రాంతాల ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారన్నారు. నేతల మధ్య నడుస్తున్న జల జగడం అంతా పెద్ద డ్రామా అన్న విషయం గతంలో జరిగిన విషయాలను గమనిస్తే అర్థమవుతుంది. రాయలసీమకు వెళ్లినప్పుడు కేసీఆర్ రతనాల సీమ చేస్తానన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను గెలిపించేందుకు కేసీఆర్ డబ్బులు పంపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభానికి జగన్ పిలిచారు. వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి ఏకంగా కేసీఆర్ కాళ్లక మొక్కారు. ఇవన్నీ ప్రజలు మర్చిపోలేదు. జగన్, కేసీఆర్ డ్రామాలకు ఎవరూ బలికావొద్దని కోరుతున్నా. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్న కేసీఆర్, జగన్‌లు ఇప్పుడే ఎందుకు డ్రామాలు ఆడుతున్నారో గుర్తించాలి. ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొట్టి హుజూరాబాద్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే ఈ డ్రామాలని దాసోజు శ్రవణ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం సంగమేశ్వరంపై జీవో ఇచ్చి రెండేండ్లు గడిచి పోయిందని దాసోజు శ్రవణ్ గుర్తు చేశారు. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉండి, ఇప్పుడే ఎందుకు ఎగిరెగిరి పడుతున్నారో ప్రజలకు తెలుసన్నారు. కేసీఆర్‌కు చిత్త శుద్ధి ఉంటే కృష్ణా నదీ బేసిన్‌లో ఉండే ప్రాజెక్ట్‌ల పనులన్నీ పూర్తి చేసేవారని, అలా చేస్తే జగన్ జల దోపిడీ చేసినా తెలంగాణకు ఎటువంటి ఇబ్బందీ ఉండేదికాదని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 20 శాతం పూర్తి కాకుండానే కేసీఆర్ సర్కారు వంద శాతం ఎస్టిమేట్స్ పెంచిందని, పనులు పూర్తి చేయలేదని విమర్శించారు. జగన్ జల దోపిడీ చేయక పోతే కేసీఆర్‌కు ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టే అవకాశం ఉండదని, అందుకే కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా, జగన్‌కు జల దోపిడీ చాన్స్ ఇచ్చారని దాసోజు ఆరోపించారు. దీంతో ఇద్దరు సీఎంలూ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. జగన్, కేసీఆర్‌ల డ్రామాలకు ప్రజలు మోసపోవద్దని, ఎక్కడికక్కడ గల్లా పట్టి అడగాలని సూచించారు.



ప్రతిపాదనలు సిద్ధం చేయండి

వేములవాడ పట్టణ అభివృద్ధికి సిద్ధంగా ఉన్నాం
పట్టణ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల,జూలై3 : వేములవాడ పట్టణ అభివృద్ధికి తాను సిద్ధంగా ఉన్నానని, పాలకవర్గం కలిసికట్టుగా ప్రతిపాదనలు అందించాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు. వేములవాడ పురపాలక సంఘం పాలకవర్గంతో.. పట్టణ అభివృద్ధిపై రెండు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మరో 15 రోజుల్లో వచ్చి పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అన్నారు. పరిశుభ్రత, పచ్చదనంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులను కూడా అప్పటికప్పుడు అంచనా వేద్దామన్నారు. పాలకవర్గ సభ్యులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేయించా లన్నారు. మున్సిపల్ పరిపాలన భవనంలో అవసరమైన సామాగ్రిని కూడా అంచనా వేస్తే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారులు విస్తరించేందుకు.. సంబంధిత యజమానులతో చర్చించి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. వేములవాడ మండల పరిషత్ కార్యాలయం కాంప్లెక్స్ లోనూ క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలన్నారు. తిప్పాపూర్‌లోని స్టేడియం పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. వేములవాడ పట్టణంలో నిర్మాణంలో ఉన్న స్మృతివనం వెంటనే పూర్తి చేసి, మరో స్మృతివనం నిర్మాణానికి స్థలాన్ని కూడా ఎంపిక చేయాలని మంత్రి కేటీఆర్ సూచించారు. మర్రిపల్లిలో ఉన్న 200 ఎకరాల్లో అర్బన్ డెవలప్‌మెంట్ కింద అటవీ పార్కు నిర్మిద్దామన్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతాన్ని పరిశీలించాలని తాసిల్దార్, కమిషనర్‌కు ఆదేశించారు. చెరువు శిఖం భూముల్లో ఐదు ఎకరాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించాలని మంత్రిని కౌన్సిలర్ మహేష్ కోరారు. పార్కులు, చిన్నారుల ఆటల కోసం కూడా స్థలాలు ఎంపిక చేస్తే తప్పనిసరిగా అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. విలీన గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించుదామని చెప్పారు. ఇందుకనుగుణంగా నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. స్మృతివనం, పార్కుల కోసం స్థలాలు కూడా గుర్తించి అంచనాలు రూపొందించాలి అని కేటీఆర్ ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం అమలు లేకపోవడాన్ని కమిషనర్ పై మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు పరిపాలన అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధ్యక్షురాలు మాధవి, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సత్యనారాయణ, కలెక్టర్ కృష్ణ ప్రసాద్, విటీడీఏ వైస్ చైర్మన్ ముద్దసాని పురుషోత్తం రెడ్డి, ఈఎన్‌సీ శ్రీధర్, ఎస్ఈ శ్రీనివాస రావు, విటీడీఏ కార్యదర్శి భుజంగరావు, కమిషనర్ శ్యామ్ సుందర్ రావు, డిఈ ప్రసాద్, సెస్ ఏడి సత్తయ్య, ఏఈ సుష్మా, మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

పల్లె ప్రగతితో యువతకు ఉపాధి

పల్లె,పట్టణ ప్రగతి వల్ల గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారడమే గాకుండా దీనివల్ల అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలు వచ్చాయని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయితే అనుకున్న లక్ష్యం మరింత వేగంగా ముందుకు తీసుకుని వెళ్లవచ్చున్నారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం పట్టణ ప్రగతిలో భాగంగా చేపట్టాల్సిన పనులపై అధికారులకు, వార్డు కౌన్సిలర్లకు మంత్రి కేటీఆర్ దిశా నిర్దేశం చేశారు. జులై 1న ప్రారంభమైన పట్టణ ప్రగతి 10 రోజుల పాటు కొనసాగనుంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో చేపట్టిన పనులన్నీ ప్రజలకు కనిపిస్తున్నాయని, వీటితో నగర రూపురేఖలు మారుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సమస్యలు గుర్తెరిగి అతి తక్కువ సమయంలో అద్భుతమైన అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. ఇలా తెలంగాణను అన్ని విధాలుగా సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాక ముందు



మొక్కలు నాటడమంటే తెలియదని అలాంటిది హరితహారం కార్యక్రమం ప్రజల భాగస్వామ్యం తోనే విజయవంతంగా నడుస్తుందన్నారు. రోడ్డుకు రెండు వైపులా చెట్లున్న రాష్ట్రం తెలంగాణ అని ప్రతి ఒక్కరూ మాట్లాడు కుంటున్నారన్నారు. పర్యాటక, ఆధ్యాత్మికంగా విలసిల్లుతున్న వేములవాడపట్టణంలో వీధులు పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలంతా తమ సలహాలు, సూచనలు కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు తెలుపాలన్నారు.

పామాయిల్ సాగుతో లాభాల పంట

రైతులకు చీడపీడల సమస్య ఉండదు
ప్రభుత్వమే పంటలు కొనుగోలు చేస్తుంది
అంతరపంటలతో మరిన్న లాభాలు పొందవచ్చు
70 ఏళ్లలో జరగని అభివృద్ధి.. ఏడేళ్లలో సాధించాం
ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట,జూలై3 : రైతులంతా ఇక పామాయిల్ సాగుపై దృష్టి సారించాలని, అప్పుడే వారంతా కోటీశ్వరులయ్యే అవకాశం వస్తుందని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పామాయిల్ సాగుతో లాభాలు పండుతామన్నారు. మనదేవ అవసరాలకు అవసరమైన నూనెలను దిగుమతి చేసుకుంటున్నామని, ఆ దుర్దశ పోయి అవసరాలు తీరాలంటే పామాయిల్ ఒక్కటే వరణ్యమన్నారు. డెబ్బై సంవత్సరాల్లో జరగని అభివృద్ధిని.. తెలంగాణలో సీఎం కేసీఆర్ ఏడేళ్లలో చేసి చూపించారని మంత్రి అన్నారు. ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో నాలుగో విడుత పల్లె ప్రగతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ పామాయిల్ సాగు చేపట్టే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతులకు చీడపీడల బాధ, అమ్మకల బాధలు ఉ



ండవన్నారు. ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. దీనికితోడు పామాయిల్ సాగులో అంతర్ పంటలతో మరింత లాభాలు వస్తాయన్నారు. పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చి పామాయిల్ పంటను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పామాయిల్ సాగుకు ముందుకు వచ్చిన రైతు బాలరెడ్డిని మంత్రి హరీశ్‌రావు అభినందించారు. వ్యవసాయ క్షేత్రంలో పామాయిల్ మొక్క నాటి.. సాగుకు శ్రీకారం చుట్టారు. కొండపోచమ్మ జలాశయంతో పామాయిల్ తోటల పెంపకానికి మండలం అనువుగా మారిందని, తోటల పెంపకం కోసం



మొక్కలు, ఎరువులు.. ఇతరత్రా పంటల సాగుకయ్యే వనరులను సమకూర్చడంతో పాటు ఇవ్వనున్న సబ్సిడీలపై గ్రామస్తులకు వివరించారు. పామాయిల్ సాగు కోసం అశ్వారావుపేట వెళ్లి స్టడీ చేయాలని, వారిని పంపించే ఏర్పాట్లు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇకపోతే గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా డంప్ యార్డులను నిర్మిస్తున్నామని అన్నారు. చెత్తను తీసుకు వెళ్లేందుకు ట్రాక్టర్, ట్రాలీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అంత్యక్రియలకు ఇబ్బందులు లేకుండా శ్మశాన వాటికలు తదితర మౌలిక వసతులు సమకూర్చుకున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు క్షీరసాగర్ గ్రామంలో రూ.6.62 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా రూ.1.06 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పారు. గ్రామంలో పోస్టాఫీస్, లైబ్రరీ పూర్తి చేయిస్తానని గ్రామస్తులకు మంత్రి భరోసా ఇచ్చారు. గ్రామంలో అసంపూర్తి పారిశుధ్య పనులు, డ్రైనేజీ నిర్మాణ పనులు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో రూ.50లక్షలతో సీసీ రోడ్లు, రూ.50లక్షలతో విలేజ్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీలను మంత్రి అందజేశారు. క్షీరసాగర్ గ్రామంలో రూ.1.6కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.40లక్షల తో నిర్మించి అదనపు తరగతి గదులను ప్రారంభించారు. రూ.30లక్షల వ్యయంతో పూ–ర్తయిన యూడీసీ– అండ్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, ఆ తర్వాత గ్రామ మోడల్ బస్టాండ్, ప్రయాణ ప్రాంగణాన్ని, ఫ్లలె ప్రకృతి వనాన్ని ప్రారంభించారు. రూ.20లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, రూ.50లక్షలతో విలేజీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు గ్రామ పర్యటనకు వచ్చిన మంత్రికి డప్పుచప్పులు, బోనాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఫ్లలె ప్రగతిలో భాగంగా హరితహారం కింద ఫ్లలె ప్రకృతి వనం వద్ద మంత్రి మొక్కలు నాటడంతో పాటు ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున గ్రామస్తులకు పంపిణీ చేశారు. మంత్రి వెంట ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, గడ ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, ఆర్డీఓ విజయేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నకిలీ హార్పిక్ తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్,జూలై3 : నకిలీ హార్పిక్, లైజాల్ బాటిళ్లను తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరవింద్ కుమార్, రంజిత్ కుమార్ సింగ్ అనే ఇద్దరు వ్యక్తులు హార్పిక్, లైజాల్ స్టిక్కర్ల బాటిళ్లను ఉపయోగించి నకిలీ ప్లోర్, బాత్రూం క్లీనర్లను తయారు చేశారు. ఆ కంపెనీ అధికారుల ఫిర్యాదుతో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. పరారీలో ప్రధాన నిందితుడు సంతోష్ ఉన్నారు. 1440 హార్పిక్, 576 లైజాల్ అర లీటరు బాటిళ్ళు, మూడు బండిల్ల లైజర్ స్టిక్కర్లు, 100 హార్పిక్ లేబుల్ షీట్లు, 5 డ్రమ్ముల లిక్విడ్ లైజాల్, ప్యాకింగ్ మిషన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

.....

కరోనా బూచి చూపి భార్య హత్య

హైదరాబాద్,జూలై3 : ఇటీవల తిరుపతిలో ఓ వ్యక్తి భార్యను హతమార్చి కరోనాతో మృతి చెందిందంటూ ఆమె కుటుంబ సభ్యులను నమ్మించే యత్నం చేసి అడ్డంగా దొరికిపోయిన ఘటన మరువక ముందే మరో ఘటన హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో చోటు చేసుకుంది. విజయ్, కవిత దంపతులు వనస్థలిపురంలో నివాసముంటున్నారు. కాగా.. భార్య కవితని హత్య చేసి కరోనాతో మృతి చెందినట్టు విజయ్ ఆమె కుటుంబ సభ్యుల్ని నమ్మించే యత్నం చేశాడు. భార్య మృతదేహాన్ని సొంత గ్రామం అయిన మిర్యాలగూడ పిల్లగుంట్ల తాండకి తీసుకుని వెళ్లి అంత్యక్రియలు చేయించాడు. భర్త ప్రవర్తనపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. తమ కూతురు మృతిపై అనుమానాలున్నాయంటూ కవిత తల్లిదండ్రులు వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కవిత మృతదేహానికి పోలీసులు రీ పోస్టుమార్టం నిర్వహించారు. కవిత కరోనాతో చనిపోలేదని పోస్టుమార్టం చేసిన వైద్యులు తేల్చారు. దీంతో కరోనా పేరు చెప్పి భార్యను హత్య చేసిన విజయ్‌ని రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు

రాష్ట్రంలో నీటి ఎద్దడి లేకుండా చేసిన కేసీఆర్

కాళేశ్వరంతో తెలంగాణ సస్యశ్యామలం
రైతులను రాజును చేసే లక్ష్యంతో కార్యక్రమాలు
శాలిగౌరారంలో నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కిశోర్

నల్లగొండ,జూలై3 : రైతును రాజును చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కేసీఆర్ సంకల్పమని పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి ఎద్దడి లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని సాగునీటి ప్రాజెక్టు నుంచి వర్షాకాలం పంటల కోసం ఆయన నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు పుష్కలంగా సాగునీరు అందించడమే కాకుండా, రైతుబంధు పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ, గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతున్నదని ఎమ్మెల్యే కిషోర్ చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీటి, తాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు రాష్ట్రంలో బీడు భూములన్నీ పచ్చని పంట పొలాలతో కళకళలాడు తున్నాయని చెప్పారు. రైతులు లాభాసాటి వ్యవసాయంపై దృష్టిపెట్టేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. మార్కెటింగ్‌ను దృష్టిలో పెట్టుకొని డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతుల ఆదాయాలను పెంచాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ముందస్తు ప్రణాళికతో మిషన్ కాకతీయ ద్వారా చెరువులన్నింటిని పునరుద్ధరించుకోవడం జరిగిందన్నారు. గత 75 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో 1,15,625 ఎకరాల్లో వరి పంటను సాగుచేస్తు న్నారని పేర్కొన్నారు. నేడు శాలిగౌరారం ప్రాజెక్టు నుంచి పంట సాగు కోసం నీటిని విడుదల చేయడంవల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ రాములు, జెడ్పీటీసీ ఎర్ర రణీల యాదగిరి, మార్కెట్ చైర్‌పర్సన్ కట్ట లక్ష్మి వెంకట్ రెడ్డి, ఖంఅూ చైర్మన్ తాళ్లూరి మురళి, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ గుండా శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్న, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెట్రో ధరలకు వ్యతిరేకంగా 8న ఆందోళన

న్యూఢిల్లీ,జూలై 3 :
దేశంలో విపరీతంగా పెరుగుతున్న పెట్రో ధరలకు వ్యతిరేకంగా ఈ నెల8న దేశవ్యాప్త ఆందోళనలకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. ఆ రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య స్కూటర్లు, మోటారు సైకిళ్ళు, ట్రాక్టర్లు, ట్రక్కులు, ఇతర వాహనాలు, ఖాళీ వంట గ్యాస్ సిలిండర్లతో నిరసనలు తెలియజేస్తారని ఎస్‌కెఎం తెలిపింది. సంయుక్త కిసాన్ మోర్చా నేతలు శుక్రవారం నాడిక్కడ సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.
ఘజియాబాద్, హిసార్, చండీగఢ్‌లలో వందలాది మంది రైతులపై అక్రమంగా బనాయించిన కేసులను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసింది.మరో వైపు రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో జరుగుతున్న రైతుల ఉద్యమం శుక్రవారానికి 218వ రోజుకు చేరింది. ఈ పోరాటాన్ని బలోపేతం చేయడానికి వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది రైతులు సింఘూ, టిక్రీ, ఘాజీపూర్, షాజాహన్ పూర్, పల్వాల్‌కు తరలి వస్తున్నారు.

కాప్రా డివిజన్ పచ్చదనం, పరిశుభ్రత లక్ష్యంగా పట్టణ ప్రగతి:ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

కాప్రా (శుభ తెలంగాణ)
పచ్చదనం, పరిశుభ్రత లక్ష్యంగా పట్టణ ప్రగతి మహా యజ్ఞంలా ముందుకు సాగుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు.
పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శనివారం కాప్రా డివిజన్ లో సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ ,సాయి పూరి కాలనీ ,మైత్రి ఎన్ క్లేవ్ లో జిహెచ్ఎంసి మేయర్ శ్రీమతి గద్వాల విజయలక్ష్మి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు,మీర్పేట్ హౌసింగ్ బోర్డ్, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బేతి సుభాష్ రెడ్డి మొక్కలు నాటి పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని మూడవరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జులై పదవ తేదీ వరకు సాగే పట్టణ ప్రగతి మహా యజ్ఞంలో ప్రజల సంపూర్ణ భాగస్వామ్యంతో ముందుకు సాగనున్నామన్నారు.ఇంకా 7 రోజుల పాటు సాగే ప్రగతి పండుగతో పట్టణాలలో సంబరాలతో మురిసి పోతాయన్నారు.
సమస్యలకు పరిష్కారం చూపి సకల వసతుల కల్పనకు పట్టణ ప్రగతి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.సాయిబాబా నగర్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు రెడ్డి, కాప్రా మున్సిపల్ సర్కిల్ , వైద్యాధికారి డాక్టర్ మైత్రేయి, ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ కోటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏ డి ఈ మంగమ్మ ఏ ఈ మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ ,పవన్, కాప్రా మున్సిపల్ సర్కిల్ డి. ఈ. బాలకృష్ణ ఏ.ఈ అభిషేక్ , అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్



నాగరాజు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, సు డుగు మహేందర్ రెడ్డి, గిల్బర్ట్ , కొప్పుల కుమార్ ,భాస్కర్ గౌడ్ , పవన్ ,కొండల్ గౌడ్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

సేవా తత్పరుడు తనుగుల జితేందర్ రావు

జర్నలిస్టులను ఆదుకోవడంలో ముందుండే మొదటి వ్యక్తి...
జితేందర్ ను సన్మానించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్...



హైదరాబాద్ (శుభ తెలంగాణ)
ఎంతో మంది జర్నలిస్టులకు లాక్ డౌన్ కాలంలో అండగా నిలిచిన యూనిటీ ఆఫ్ ప్రెస్ అండ్ మీడియా జాతీయ ప్రధాన కార్యదర్శి తనుగుల జితేందర్ రావు సేవా దృక్పథం ఉన్న వ్యక్తి అని, అలాంటివారు భవిష్యత్ లో మరెంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని ము-షీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. ఎంతో మంది పాత్రికేయులకు జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ వర్తించేలా కృషి చేశారనీ గుర్తు చేశారు. టిఏజేఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నేపథ్యంలో విద్యానగర్ లోని జితేందర్ రావు నివాసంలో ఆయనను ఎమ్మెల్యే ముఠా గోపాల్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎటువంటి పరిస్థితుల్లోనైనా జర్నలిస్టులను ఆదుకోవడంలో ముందు నిలిచే మొదటి వ్యక్తి అని అభినందించారు. గత కొన్నేళ్లుగా పాత్రికేయుల పట్ల తన ఉదారతను చాటుతున్నారనీ, కరోనా వంటి కష్టకాలంలో ప్రత్యేకంగా ముందున్నారని గుర్తు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఠా జైసింహా, డివిజన్ అధ్యక్షులు చిట్టి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండపల్లి మాధవ్, మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

.....

పట్టణ ప్రగతితో పలు సమస్యలకు పరిష్కారం
కార్పొరేటర్ :బోంతు శ్రీదేవి యాదవ్...



కుషాయిగూడ(శుభ తెలంగాణ)చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం కాలనీలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో 3వ రోజులో భాగంగా కాలనీలోని సమస్యలనుతెలుసుకోవడానికి కార్పొరేటర్ శ్రీమతి బోంతు శ్రీదేవి యాదవ్ విద్యుత్, శానిటేషన్,హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు,ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పర్యవేక్షణలో భాగంగా కోన్ని కరెంట్ పోల్స్ వంగిపోవడం,
విద్యుత్ లైట్లు సరిగా పని చేయని వాటిని గుర్తించడం గుర్తించి తక్షణమే సంబంధిత అధికారులతో పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులు కూడా అధికారులకు,సిబ్బందికి సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో చక్రిపురం కాలనీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మహేష్ గౌడ్ బుచ్చిరెడ్డి వేణుగోపాల్ కొండారెడ్డి లక్ష్మణ్ గౌడ్ బాబు గంగపుత్ర వెంకటేశ్వర రావు వెంకటేష్ గుప్త ఏర్రయ్య సంతోష్ గుప్త అర్జున్ రవీందర్ యకయ్య,తదితరులు పాల్గొన్నారు..

.....

భారీ మొత్తంలో హవాలా డబ్బును పట్టుకున్న మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు



జవహర్ నగర్ (శుభ తెలంగాణ)మల్కాజ్గిరి ఎస్ ఓ టి సి ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్ నుంచి యాప్రాల్ కి జైలో కార్ లో 20 లక్షల రూపాయలు హవాలా డబ్బు తరలిస్తుండగా యాప్రాల్ ఎక్స్ రోడ్ దగ్గర ఇద్దరు నిందితులను పట్టుకున్న మల్కాజ్గిరి ఎస్ఓటి పోలీసులు 20 లక్షల రూపాయల హవాలా డబ్బును స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి జవహర్ నగర్ పోలీసులకు అప్పగించిన ఎస్ ఓ టి సి ఐ నవీన్ కుమార్ మరియు ఆయన బృందం.

.....

తమిళనాడులో మరోవారం పాటు లాక్‌డౌన్

చెన్నై,జూలై3 : తమిళనాడులో లాక్‌డౌన్ మరో వారం రోజులు పొడిగిస్తూ సీఎం స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారు. దాంతో జూలై 12 వరకు లాక్‌డౌన్ అమలులో ఉండనుంది. అయితే లాక్‌డౌన్ పొడిగించిన స్టాలిన్... కొన్ని సడలింపులు కూడా ఇచ్చారు. రెస్టారెంట్లకు 50 శాతం పరిమితితో అనుమతిచ్చారు. హోస్టల్స్, లా÷-జడెస్, గెస్ట్ హౌస్‌లకు కూడా పర్మిషన్ ఇచ్చారు. రాష్ట్రంలోని మొత్తం 38 జిల్లాలను మూడు కేటగిరిలుగా విభజించారు. ఫస్ట్ కేటగిరిలో 11 హాట్ స్పాట్ జిల్లాలు, రెండో కేటగిరీలో తక్కువ యాక్టివ్ కేసులున్న 23 జిల్లాలు, ఇక థర్డ్ కేటగిరిలో నాలుగు జిల్లాలు ఉన్నాయి. గతంలో సెకండ్, థర్డ్ కేటగిరిల్లో ఉన్న జిల్లాలకు ప్రస్తుతం సడలింపు లభించింది. అయితే సినిమా హాల్స్, బార్స్, స్విమ్మింగ్ పూల్స్, స్కూల్స్, కాలేజేస్, జూలు మాత్రం మూసే ఉండనున్నాయి.

ఘనంగా డాక్టర్ లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ (శుభ తెలంగాణ)
బిజెపి జాతీయ ఓబిసి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ జన్మదిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ కు సంబంధించిన ఓబిసి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ ,సిటీ జనరల్ సెక్రెటరీ సిటీ అధ్యక్షులు,ఘట్కేసర్ ఓబీసీ నాయకులు రవి డబ్బీకార్,బద్రి నారాయణ, శ్రీ రాములు తదితరులు పాల్గొనడం జరిగింది.అలాగే జన్మదినం సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మొక్కలు నాటడానికి పిలుపునిచ్చారు.

.....

రాయికల్ పట్టణంలో 3వ విడత పట్టణ ప్రగతి....



జగిత్యాల జిల్లా (శుభ తెలంగాణ)రాయికల్ పట్టణంలో 3వ విడత పట్టణ ప్రగతి భాగంగా వార్డు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు మరియు కమీషనర్ శ్రీనివాస్ గౌడ్ రావడం జరిగింది. 4వ వార్డు హరితహారం నిర్వహించడం జరిగింది మరియు ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రత్యూష,ఆర్. పి. రిజవనా, అంగన్వాడీ రజిత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గున్నారు.

.....

ఆర్థిక సాయం అందజేత.....



గజ్వేల్ (శుభ తెలంగాణ)
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం కరోనా తో చనిపోయిన తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎండి హకీం కుటుంబ సభ్యులను పరామర్శించి పరామర్శించి సానుభూతి ని తెలిపి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యన్ని ఇచ్చారు, భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్. సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియో ద్దీన్, కౌన్సిలర్ రహీం, తెరాస రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, ఏఎంసి డైరెక్టర్ సయ్యద్ మతీన్, జాఫర్ ఖాన్, తోట శ్రీనివాస్, అహ్మద్ స్వామి చారి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మార్కు పాలనకు రైతువేదికలు నిదర్శనం: ఎమ్మెల్యే

సూర్యాపేట,జూలై3 : సీఎం కేసీఆర్ మార్క్ పాలనకు రైతు వేదికలు గొప్ప ఉదాహరణలు అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో శనివారం జరిగిన 4వ విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం రైతు వేదికను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతువేదికల నిర్మాణం దేశంలోనే ఒక చరిత్ర అన్నారు. రైతుల బాధలు తెలిసిన నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే రైతుల సంక్షేమ పథకాల అమలు ఇలానే ఉంటుందన్నారు. రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

గజ్వేల్ కే ఆదర్శంగా నిల్వనున్న పల్లె ప్రగతి....

గజ్వేల్ (శుభ తెలంగాణ)
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో పట్టణ ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్



మున్సిపాలిటీ పట్టణ ప్రగతి ద్వారా హరితహారం కార్యక్రమం ద్వారా ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో ఎటు చూసిన పచ్చదనంతో చెట్లు స్వాగతం పలుకుతున్నాయి అన్నారు, పట్టణంలో పారిశుద్ధ్య సమస్య లేకుండా పోయాయి అన్నారు,పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్యం లేకుండా స్వచ్ఛ గజ్వేల్ గా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ తయారు అయిందని చెప్పారు, పారిశుద్ధ్య సమస్య దోమల బెడద లేకుండా పోయిందన్నారు, ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జక్కి ఉద్దీన్, కౌన్సిలర్ రహీం, ఏఎంసి డైరెక్టర్ సయ్యద్ మతీన్, తెరాస రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, తోట శ్రీనివాస్, అహ్మద్, స్వామి చారి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

.....

కాయకల్ప అవార్డు లో రెండో స్థానంలో నిలిచిన గజ్వేల్ ఏరియా ఆసుపత్రి...

గజ్వేల్ (శుభ తెలంగాణ)
గజ్వేల్ దవాఖాన లో పరిశుభ్రత వాతావరణం నిర్వహణ కేంద్రం అందించే కాయకల్ప అవార్డుకు



ఎంపికైంది.స్వచ్ఛభారత్ అభినయం లో భాగంగా కేంద్రం అందించే కాయకల్ప అవార్డులు గజ్వేల్ ఏరియా ఆసుపత్రి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. దవాఖానాల్లో పరిసరాల పరిశుభ్రత, వివిధ భాగాల నిర్వహణ, సిబ్బంది పరిశుభ్రత చర్యలు, రోగులకు ఇన్ఫెక్షన్ కాకుండా తీసుకున్న చర్యలు, వాడిన మందు సీసాలు సిరంజిల అవశేషాలు తొలగింపు తదితర అంశాలపై కేంద్రం బృందం పూర్తిస్థాయిలో పరిశీలించి ఈ అవార్డుకు ఎంపిక చేస్తుంది. ఈ ఎంపిక లో గజ్వేల్ ఏరియా ఆసుపత్రి రెండో స్థానంలో నిలిచినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి మహేష్ తెలిపారు. గతంలో ఆసుపత్రి కమండేషన్ అవార్డు కింద లక్షరూపాయల కేంద్రం ఇవ్వగా, ఈసారి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచి 10లక్షల బహుమతిగా అందుకోనున్నట్లు తెలిపారు. ఈ నిధులను దవాఖానాల్లో అవసరమైన మరిన్ని వసతి, సౌకర్యాలకు వినియోగిస్తామని సూపరింటెండెంట్ తెలిపారు.

డబ్బుల కోసం నేతలకు బెదిరింపులు

హైదరాబాద్,జూలై3 : డబ్బుల కోసం రాజకీయ నాయకులను బెదిరిస్తున్న ముగ్గురు యువకులను రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. మోటకొండూరు మండలం మాటూర్ గ్రామానికి చెందిన క్రాంతికుమార్ ఉప్పల్‌లో అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీ నిర్వహిస్తున్నాడు. అతని సోదరుడు సింహాద్రి, జశ్వంత్ డిగ్రీ చదువుతున్నారు. ఫోన్ అప్లికేషన్లు రూపొందించాలని సింహాద్రి లక్ష్యంగా పెట్టుకున్నాడు. దీని కోసం అవసరమైన రూ.5కోట్ల పెట్టుబడిని ఎలాగైనా సమీకరించాలనుకున్నాడు.
స్నేహితుడితో పాటు అన్నకు ఈవిషయం చెప్పాడు. రాజకీయ నాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేద్దామని ముగ్గురూ కుట్రపన్నారు. ఉప్పల్‌లో వీధి వ్యాపారం చేస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి ఫోన్ దొంగిలించారు. దాని ద్వారా యాదగిరిగుట్టకు చెందిన రాజకీయ నాయకుడు అంజయ్య, ఆలేరుకు చెందిన స్థిరాస్తి వ్యాపారి శ్రీనివాస్‌ను బెదిరించారు. ఇద్దరూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సాంకేతికతను ఉపయోగించి ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, 3 కత్తులు స్వాధీనం చేసుకున్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించడమే లక్ష్యం

దుండిగల్ మున్సిపాలిటీలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే....

కుత్బుల్లాపూర్ (శుభ తెలంగాణ)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దొమ్మర పోచంపల్లి గ్రామంలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన



హరితహారం కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక చైర్మన్ సుంకరి కృష్ణ వేణి కృష్ణ తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ప్రజలు తప్పక మొక్కలు నాటాలని మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే హరితహారం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటికి ఆరు చొప్పున మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజ్ యాదవ్, భౌరంపేట్ పిఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ భోగిశ్వర్లు, వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, మహేందర్ యాదవ్, రాముగౌడ్, సాయియాదవ్, నవిత శ్రీనివాస్ రెడ్డి, రమామాధవ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

.....

నాడు హరితహారంలో మొక్క.. నేటి పట్టణ ప్రగతిలో వృక్షం

కుత్బుల్లాపూర్ (శుభ తెలంగాణ)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ పరిధిలోని ఓల్డ్ చింతల్ లో నాడు



హరితహారం కార్యక్రమంలో 2016 జూలైలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ నాటిన మొక్క నేడు వృక్షంలా మారింది. పట్టణప్రగతి కార్యక్రమానికి శనివారం విచ్చేసిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా అప్పుడు నాటిన మొక్కను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ ఇలా ఫోటో దిగారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలని కోరారు.

.....

సొంత గూటికి చేరిన కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి-కనకయ్య ముదిరాజ్....



గజ్వేల్ (శుభ తెలంగాణ)
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో శనివారం నాడు 3వ వార్డు నుంచి భారీ ఎత్తున తెరాస పార్టీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో చేరిక .గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ ఎన్నికల్లో భాగంగా ఇండిపెండెంట్ గా పోటీ చేసి మూడో వార్డు లో గెలిచిన మర్కంటి వరలక్ష్మి-కనకయ్య ఆధ్వర్యంలో కౌన్సిలర్ తో సహా 100 మంది కార్యకర్తలు సొంత గూటికి చేరుకున్నారు వారిని మంత్రి హరీష్ రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్త ఆధ్వర్యంలో తెరాస కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. చేరిన వారిలో ఎల్లేషం.కన్నా యాదవ్,మహేందర్ రెడ్డి,పెద్దోల పొచెయ్య, నర్సింలు, రాజు,మల్లేశం, భిక్షపతి, నజీర్, షరీఫ్,వెంకట్, కళ్యాణ్,నరేష్, తదితరులు వార్డు ప్రజలు య-ువకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana.
Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110